PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 248 | విజయవాడ, మంగళవారం 11 ఏప్రిల్ 2023 | 6+8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 11 April 2023 | Rs

సునీత్ చోప్రా బహుముఖ ప్రజ్ఞాశాలి

- సంతాప సభలో వక్తలు

లోపలి పేజీలో..

ఆర్మగెడాన్ ప్రపంచ చెస్ ఛాంప్ గుకేశ్

- అబ్దుసత్తోరోవ్‌పై సంచలన విజయం

లోపలి పేజీలో..

ల్యాబ్‌లన్నీ సన్నద్ధం చేయండి

• కరోనాపై సమీక్షలో ముఖ్యమంత్రి జగన్ • గ్రామస్థాయిలోనే పరీక్షలు, మందులు

సమీక్షలో మాట్లాడుతున్న సిఎం జగన్, చిత్రంలో మంత్రి రజిని, ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కరోనా వ్యాపిస్తుందన్న సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా మాక్ డ్రిల్లు నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో వైదారోగ్యశాఖ, కోవిడ్ తాజా పరిస్థితిపై ముఖ్యమంత్రి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. గ్రామస్థాయిలోనే పరీక్షలు నిర్వహించి అక్కడే మందులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కోవిడ్ సోకితే వారిని వెంటనే ఆస్పత్రికి తరలించేలా చర్యలుండాలని సిఎం సూచించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని బట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్స్ వ్యవస్థ కోవిడ్ విస్తృతిని అడ్డుకోవడానికి, మంచి వైద్యం అందించేలా చేయడానికి ఉపయోగపడుతుందని సిఎం పేర్కొన్నారు. గ్రామాల్లో సర్వే చేసి లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించడంతోపాటు వెంటనే మందులు ఇచ్చేలా అధికారులు చూడాలన్నారు. ప్రతి విలేజ్ క్లినిక్‌కు టెస్టింగ్ కిట్స్, మందులు సరిపడినంత తెప్పించుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత వేరియంట్‌కు తగినట్లుగా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ల్యాబ్‌లన్నింటినీ కూడా పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసుకోవాలని అధికారులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. కోవిడ్‌తోపాటు జిల్లాల్లో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై కూడా సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా కోవిడ్ పరిస్థితిపై సిఎంకు అధికారులు ప్రస్తుత పరిస్థితి, తాము తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిఎంకు తెలిపారు. విలేజ్ క్లినిక్స్ స్థాయిలోనే ర్యాపిడ్ టెస్టులు చేసే వ్యవస్థ ఉందని, అక్కడ ఏమైనా తేలితే వెంటనే ఆర్‌టిపిసిఆర్‌కు పంపితే ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీవర్ సర్వే చేయించామని, కేవలం 25 మంది మాత్రమే కోవిడ్‌తో ఆస్పత్రిలో చేరారని, ఆక్సిజన్ లైన్లు, పిఎస్‌ఎ ప్లాంటులు, ఆక్సిజన్ సిలిండర్లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అన్నింటినీ చెక్ చేసి సిద్ధం చేసుకుంటున్నామని అధికారులు సిఎంకు వివరించారు. అంతర్జాతీయ విమాన ప్రయాణికుల నుంచి ర్యాపిడ్ శాంపిల్స్ తీసుకునేందుకు విమానాశ్రయాల్లో అన్ని రకాలుగా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాల్లో మొదటి ప్రాధాన్యతలో నిర్దేశించుకున్న విజయనగరం, మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాలలో షెడ్యూల్ ప్రకారం పనులు జరుగుతున్నాయని సిఎంకు తెలిపారు. మిగిలిన కాలేజీల్లో కూడా పనులను ముందుకు తీసుకెళుతున్నట్లు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. పలాస కిడ్నీ స్పెషాలిటీ హాస్పిటల్, కర్నూలులో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, వైఎస్ఆర్ కడప జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ, కేన్సర్ విభాగంతో సహా మూడు బ్లాకులు త్వరలోనే పూర్తవుతాయని వైద్యారోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి విడదల రజిని, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఎపి మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ సాంబశివారెడ్డి, ఎపిఎంఎస్‌ఐడిసి ఛైర్మన్ బి చంద్రశేఖర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్, ఎపిఎంఎస్‌ఐడిసి అండ్ ఎండిడి మురళీధర్‌రెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, డ్రగ్స్ డిజి రవిశంకర్, ఎపివివిపి కమిషనరు వి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లాల్లో మాక్‌డ్రిల్లు

ప్రజాశక్తి- యంత్రాంగం

అన్నమయ్య జిల్లా కలికిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తోన్న కోవిడ్ మాక్ డ్రిల్

కోవిడ్‌ను ఎదుర్కొనే సన్నద్ధతలో భాగంగా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో సోమవారం మాక్ డ్రిల్లు నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు, నాల్గో తరగతి సిబ్బంది సంసిద్ధత, బెడ్లు, ఆక్సిజన్ కాన్‌సెంట్రేటర్లు, సిలిండర్ల అందుబాటు వంటి వాటిని అధికారులు పరిశీలించారు. పిపిఇ కిట్లు, ఎన్-95 మాస్కులు, గ్లౌజులు, ర్యాపిడ్ కిట్లు, ఆర్‌టిపిసిఆర్ కిట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్‌లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఎలా ఉంది? ఇన్వర్టర్ల పరిస్థితి మొదలైన వివరాలు సేకరించారు. విశాఖలోని విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వంద పడకలను ముందస్తుగా సిద్ధం చేస్తున్నారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు పర్యవేక్షణలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ రోగులకు అందించాల్సిన మందులు, ఆక్సిజన్ సరఫరా తీరును పరిశీలించారు. ప్రస్తుతం వంద పడకలను కేటాయించామని, అవసరాన్ని బట్టి వాటి సంఖ్యను 600 పడకలకు పెంచుతామని డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. తిరుపతిలోని ఎస్‌వి వైద్య కళాశాల రుయా ఆస్పత్రిలోనూ, విజయవాడలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనూ, విజయనగరం, పార్వతీపురం మన్యం జిలాల్లోని జిల్లా కేంద్రాస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, అన్నమయ్య జిల్లా కలికిరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మాక్ డ్రిల్ల్ నిర్వహించారు.

దిగొచ్చిన తమిళనాడు గవర్నరు

ఆన్‌లైన్ జూదం నిషేధ బిల్లుకు ఆమోదం

గవర్నర్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేసిన కొద్ది సేపటికే...

చెన్నై : రాష్ట్ర శాసన సభ ఆమోదించిన కీలకమైన బిల్లులను ఆమోదించకుండా తొక్కిపడుతూ వస్తున్న తమిళనాడు గవర్నరు ఆర్‌ఎన్ రవి ఎట్టకేలకు దిగొచ్చారు. ఆన్‌లైన్ జూదాన్ని నిషేధించే బిల్లుకు సోమవారం ఆమోదం తెలిపారు. బిజెపి, ఆరెస్సెస్‌లకు ఏజెంటులా వ్యవహరిస్తున్నారంటూ అధికార డిఎంకె, దాని మిత్ర పక్షాల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న గవర్నరు వ్యవహార తీరును గర్హిస్తూ ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. ఆ తరువాత కొద్ది సేపటికే. ఆరు నెలల పాటు పెండింగ్‌లో ఉంచిన బిల్లుకు గవర్నం ఆమోద ముద్ర వేశారు. గత నెలలో గవర్నర్ కొన్ని కొర్రీలతో బిల్లుని వెనక్కిపంపారు. దీంతో ప్రభుత్వం రెండోసారి బిల్లును ఆమోదించి గవర్నరుకు పంపింది. . రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ క్లియర్ చేయకుండా తొక్కిపట్టడం ద్వారా ప్రజా సంక్షేమానికి అడ్డం తగులుతున్నారంటూ స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసన సభ వెంటనే ఆమోదించింది. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ.. గవర్నర్‌కు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చేసిన రెండో తీర్మానమిది అని అన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా నిర్దిష్ట కాలవ్యవధిలో బిల్లులకు ఆమోదం తెలపడం గవర్నరు బాధ్యత అని స్టాలిన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో గవర్నర్ జోక్యం చేసుకోకూడదని డాక్టర్ అంబేద్కర్ కూడా చెప్పారన్నారు. కానీ గవర్నర్ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. గవర్నర్ గైడ్‌గా ఉండాలని అనేక సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా స్పష్టం చేశాయన్నారు. అయితే మన గవర్నర్ ప్రజలకు మిత్రుడిగా ఉండటానికి సిద్ధంగా లేరని సీఎం స్టాలిన్ విమర్శించారు. అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో ఉంచుతూ తప్పుడు సమాచారం ఇస్తున్నారని దుయ్యబట్టారు. బిల్లును పెండింగ్‌లో ఉంచడం అంటే తిరస్కరించినట్లేనని ఇటీవల గవర్నర్ రవి చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా స్టాలిన్ మండిపడ్డారు. గవర్నర్ చర్యలనే తాము విమర్శిస్తున్నామని, అసెంబ్లీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తే ఊరుకోబోమని అన్నారు.

అనంతరం తమిళనాడు మంత్రి దురై మురుగన్, గవర్నర్ రవికి వ్యతిరేకంగా చేసిన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు నిర్దిష్ట వ్యవధిలోగా ఆమోదం తెలిపేలా తమిళనాడు గవర్నర్‌కు తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఈ తీర్మానం ద్వారా తమిళనాడు ప్రభుత్వం కోరింది.

పునరావాసానికి నిధులపై కేంద్రం మెలిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి నిధులివ్వడానికి కేంద్రం మెలిక పెట్టింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఫేజ్-1 కింద 41.15 మీటర్లకు ఎంత ముంపునకు గురవుతుంది, రెండో ఫేజ్‌లో 45.72 మీటర్ల ఎత్తుకు ఎంత ముంపునకు గురవుతుందో లిడార్ సర్వే నిర్వహించి సమగ్ర నివేదికను అందజేస్తే అప్పుడు పునరావాసానికి నిధులిస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి పంకజ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఢిల్లీ నుంచి రాష్ట్ర జలవనరులశాఖ అధికారులతో పోలవరం ప్రాజెక్టుపై వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. జలవనరులశాఖ ఇఎన్‌సి నారాయణరెడ్డి పోలవరం పనుల ప్రగతిపై వివరించారు. కీలకమైన స్పిల్‌వే పనులు, స్పిల్‌వే అప్రోచ్ కెనాల్ పనులతోపాటు కాఫర్ డ్యామ్ పనులను పూర్తి చేశామని తెలిపారు. గోదావరి నదీ ప్రవాహాన్ని స్పిల్‌వే మీదుగా మళ్లించామని పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రధాన డ్యామ్ నిర్మాణంలో తప్పిదాల వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందని చెప్పారు. డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్, సిడబ్ల్యుసి ఆమోదించిన డిజైన్స్ మేరకు రూ.2,022 కోట్లతో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ పనులను చేపట్టామని తెలిపారు. పునరావాసానికి సంబంధించి మొదట ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ఎనిమిది మండలాల్లోని 373 గ్రామాల్లో 1.06 లక్షల కుటుంబాలకు పునరావాసం ఇవ్వాలని సర్వేలో తేలిందన్నారు. ఇటీవల వచ్చిన వరదలతో మరో 30 గ్రామాలుముంపునకు గురవుతున్నట్లు గుర్తించామని, సర్వే చేస్తామని తెలిపారు. పునరావాసం పనులకు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేసేందుకు పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను ఆమోదించి, నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర జలవనరులశాఖ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ తర్వాత పంకజ్ కుమార్ మాట్లాడారు. ప్రాజెక్టులో నిర్వాసితులకు న్యాయం చేసేందుకు ముంపు ప్రాంతాల్లో లిడార్ సర్వే చేయాలని ఆదేశించారు. ఈ సర్వే ద్వారా 41.15 మీటర్లకు ఎన్ని నిధులు కావాలి, 45.72కు ఎంత కావాలో నివేదిక తయారు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద పునరావాసానికి కూడా కేంద్రం నిధులిస్తుందని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో ఈ మేరకు పిపిఎ అధికారులతో సమావేశమవ్వాలన్నారు.

సముద్ర జలాల్లో 61 రోజులపాటు చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రాదేశిక సముద్ర జలాల్లో యాంత్రిక పడవులు (మెకనైజ్డ్, మోటారు బోట్లు) ద్వారా నిర్వహించే చేపల వేటను ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు నిషేధిస్తూ మత్స్యశాఖ కమిషనరు కె కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న జిఓ ఆర్‌టి నెంబరు 76 ప్రకారం ఉత్తర్వులు జారీ చేశామని ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ రొయ్య జాతుల సంతానోత్పత్తి కాలంలో తల్లి రొయ్యలను సంరక్షించడం ద్వారా వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం, తద్వారా సముద్ర మత్స్యసంపద అభివృద్ధికి కృషి చేయడం కోసమే తాజా ఉత్తర్వులు అని పేర్కొన్నారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేస్తే ఆయా బోట్ల యజమానులు శిక్షార్హులని, బోటులో ఉండే మత్స్య సంపదను స్వాధీన పరుచుకోవడమే కాకుండా జరిమానా విధిస్తూ ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలను నిలుపు చేస్తామని హెచ్చరించారు. 61 రోజుల నిషిద్ధకాలం అమలు చేసేందుకు అధికారులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు కమిషనరు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో 'ఉక్కు'పై సిఎం స్పందించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ స్టీలుప్లాంటు విషయంలో తెలంగాణా ప్రభుత్వ వైఖరిని చూసైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ హితవు పలికింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిరోధిస్తామని, ఎదుర్కొంటామని కొంతకాలంగా చెబుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఒకవేళ విశాఖ ఫ్యాక్టరీని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమ్మేసేందుకు టెండర్లు పిలిస్తే తెలంగాణ ప్రభుత్వం పాల్గొని, స్వాధీనం చేసుకుని ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తుందని తాజాగా ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వాన్ని చూసైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలని, ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం శోచనీయ మని విమర్శించారు. సిఎం మౌనంగా ఉండటం రాష్ట్ర ప్రజలకు అవమానకర మని పేర్కొన్నారు. ప్రధానమంత్రిని కలిసినప్పుడు, కేంద్ర ప్రభుత్వానికి మెమొరాండాలు ఇస్తున్నప్పుడూ ఎక్కడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కనీసం ప్రస్తావించలేదని, ఇది ప్రజల్లో, కార్మికుల్లో అనేక అనుమానాలకు తావిస్తోం దని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాలను నీరుగార్చడానికి, పరోక్షంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి వైఖరి తోడ్పడుతుందని ఆయన మండిపడ్డారు. స్టీల్‌ప్లాంట్‌కు ముడి సరుకు, వర్కింగ్ క్యాపిటల్, రైల్వే ర్యాక్స్ ఇవ్వకుండా కావాలని దెబ్బతీయడం కోసం మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ముఖ్యమంత్రి వెంటనే కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా స్పందించాలనీ కోరారు. రాష్ట్ర బిజెపి నేతలు ప్రైవేటీకరణను ఆపడానికి ఢిల్లీలో తమ పలుకుబడిని ఉపయోగించడానికి బదులు తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బిజెపి నాయకుల తప్పుడు ప్రకటనలను రాష్ట్ర ప్రజలు విశ్వసించరని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పటికైనా ముందుకొచ్చి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి చర్యలు తీసుకోవాలని, అన్ని పార్టీలను కూడగట్టి అఖిలపక్ష ప్రతినిధి బందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సూచనలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని మిగతా 2లో

పోలవరం నిర్వాసితుల పక్షాన తుది దాకా పోరాడతాం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి
- సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా

మే 22, 23న విశాఖలో ఎల్‌ఐసి ఎఒఐ జాతీయ మహాసభ

- లోగోను ఆవిష్కరించిన నేతలు

లోపలి పేజీలో..

సంఘటనా స్థలంలో మోహరించిన పోలీసులతో మాట్లాడుతున్న కెంటగీ గవర్నర్ బషీర్

అమెరికాలో కాల్పులు

- ఐదుగురు మృతి

లూయిస్‌విల్ : అమెరికాలో సోమవారం కాల్పుల కలకలం చోటుచేసుకుంది. కెంటకీ రాష్ట్రంలోని లూయిస్‌విల్‌లో ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఓ పోలీసుతో సహా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఓ బ్యాంకు ఎదుట గుమిగూడిన జనంపైకి దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. వెంటనే అక్కడున్న బ్యాంకు సిబ్బంది ఆ దుండగుడిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దుండగుడు మరణించాడు. సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దుండగుడు ఎందుకు కాల్పులు జరిపాడన్న దానిపై స్పష్టమైన సమాచారం లేదు. ఈ ఘటన ఉగ్రవాద చర్య కాకపోవచ్చని పోలీసులు చెబుతున్నారు. అలాగే సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎఫ్‌బిఐ, ఎటిఎఫ్ బృందాలు ఘటనపై పూర్తి వివరాలను సేకరిస్తున్నాయి.

ప్రపంచ వృద్ధిలో భారత్, చైనా కీలకం

• సగం వాటా ఈ రెండు దేశాలదే • ఐఎంఎఫ్ చీఫ్ వెల్లడి

వాషింగ్టన్ : ప్రపంచ వృద్ధి రేటులో భారత్, చైనాలు కీలక పాత్రను పోషించనున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) చీఫ్ క్రిష్టాలినా జార్జివా పేర్కొన్నారు. ప్రపంచ వృద్ధిలో ఈ రెండు దేశాల వాటా సగందాకా ఉంటుందని ఆమె తెలిపారు. 2023లో ప్రపంచ వృద్ధి 3 శాతం లోపే ఉంటుందని ఆమె అంచనా వేశారు. జనవరిలో అంచనా వేసినట్టుగా 2.9 శాతం వద్దే వృద్ధి రేటు ఉంటుందని, ఆర్థిక మాంద్యం సుదీర్ఘకాలం కొనసాగుతున్నందున వచ్చే ఐదేళ్లలో ఈ పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ ఉండకపోవచ్చని ఆమె అన్నారు. .

"1990ల నుండి మా అత్యల్ప మధ్య కాలిక వృద్ధి రేటు ఇదే. గత రెండు దశాబ్దాల నుండి సగటున 3.8 శాతం కన్నా లోపు నమోదవుతూ వస్తోంది. 2023లో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో 90 శాతం దాకా జిడిపిలో క్షీణతను చవి చూశాయని ఆమె పేర్కొన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం , ఆర్థిక కార్యకలాపాలు మందగించడం ఈ పరిస్థితికి ప్రధాన కారణమని ఐఎంఎఫ్ చీఫ్ పేర్కొన్నారు. అల్పాదాయ దేశాల ఎగుమతులు, దిగుమతులు బలహీనపడడంతో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నాయని అన్నారు. దీనివల్ల పేదరికం, ఆకలి తీవ్ర రూపం దాల్చే అవకాశముందని జార్జివా పేర్కొన్నారు. వారం రోజుల్లో ఐఎంఎఫ్ వార్షిక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జార్జివా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఎండమావిగా మారిన వాటర్ గ్రిడ్

• రూ.46,675 కోట్లతో ప్రణాళిక • మూడు వేసవులు దాటినా స్పందన నిల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన వాటర్ గ్రిడ్ పథకం మూడేళ్ల దాటినా అతీగతి లేదు. వేలకోట్ల రూపాయలు వ్యయంతో రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపడతామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదు. అనంతపురం, చిత్తూరు లాంటి జిల్లాల్లో భూగర్భ జలాలు 1100 అడుగుల కిందకు వెళ్లిపోయాయని, ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ బోరునీటిని వాడుతున్నారని, ఈ సమస్యలన్నీ పరిష్కరించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ చేపట్టామని 2022 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, పి.అనిల్‌కుమార్ (ప్రస్తుత మాజీమంత్రి) 2019 అక్టోబరు 11న చెప్పారు. రాష్ట్రంలో రూ.46,675 కోట్లతో వాటర్ గ్రిడ్‌కు ప్రణాళిక రూపొందించామని ప్రకటించారు. గతేడాది నవంబర్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణా, గోదావరి బేసిన్లో 1178 గ్రామాల్లో, 18.50 లక్షల మందికి ప్రజల నీటి అవసరాల కోసం రూ.1400 కోట్లతో పనులు ప్రారంభించారు. గోదావరి రీజియన్లోని నిడదవోలు, ఆచంట, తణుకు, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాలు, కృష్ణాలో కృత్తివెన్ను, బంటుమిల్లి, గుడ్లవల్లేరు, పెడన మండలాల పరిధిలో నీటిని అందించాలనేది ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఆ పనులు ఎంతవరకు వచ్చాయో కూడా ఎవరికీ తెలియదు.

చర్చా లేదు స్పందనా లేదు

30 ఏళ్లపాటు 46,982 గ్రామీణ నివాస ప్రాంతాలకు, 99 పట్టణ ప్రాంతాలకు 2022 నాటికల్లా రెండు దశల్లో తాగునీటిని అందించాలనేది ఈ వాటర్ గ్రిడ్ ప్రధాన లక్ష్యం. దీనికోసం మొదటిదశలో రూ.37,475 కోట్లు, రెండోదశలో రూ.9,200 కోట్ల వ్యయం అవుతుదని అంచనా వేశారు. కొంత మొత్తాన్ని అంటే సుమారు రూ.2500 కోట్లను ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఎడిబి) నుండి తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా 110 మున్సిపాలిటీల్లో 1418.49 ఎంఎల్‌డిల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. దీంతోపాటు అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 1100 అడుగులకు చేరుకున్నాయని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో దీర్ఘకాలంగా భూగర్భజలాలు వాడుతున్నారని, ఆయా ప్రాంతాల్లో వర్షపునీటిని వినియోగించుకునే విధంగా దీనికి రూపకల్పన చేశారు. అలాగే గోదావరి జిల్లాల్లో రొయ్యలసాగుతో నీరు కలుషితమైన ప్రాంతాల్లో పైపులైన్ల ద్వారా నీటిని అందించాలనే ఆలోచన కూడా ఈ ప్రాజెక్టులో ఉంది. కడప, నెల్లూరు జిల్లాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడితోపాటు చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోనూ తాగునీటి నాణ్యతలో ఇబ్బందులను పరిష్కరించాలనేది ప్రాజెక్టు ఉద్దేశంగా ఉంది. నీరులేని గ్రామాలకు ట్యాంకర్లతోనూ, రిజర్వాయర్ల నుండీ తాగునీటి సరఫరా కూడా ఈ ప్రాజెక్టుల్లో కీలకంగా ఉంది. దీనికోసం జలజీవన్ మిషన్, గ్రామీణ ఉపాధిహామీ పథకాలను వినియోగించుకోవాలనీ ప్లాను రూపొందించారు. తాగునీటి వ్యయంతోపాటు పరిశ్రమలకు నీటిని అందించడంలో సమతుల్యత దెబ్బతినకుండా చూడాలనేది ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా ఉంది. కానీ ఇప్పటి వరకూ దానిపై కనీస చర్చగానీ, ముందడుగుగానీ లేదు.

ఈసారి వర్షాలు 'సాధారణం కంటే తక్కువ' : స్కైమెట్ రిపోర్టు

న్యూఢిల్లీ : భారత్‌లో "సాధారణం కంటే తక్కువ" రుతుపవన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదనీ, ఎల్‌-నినో వచ్చే అవకాశం ఉందనీ, ఇది సాధారణంగా ఆసియాకు పొడి వాతావరణాన్ని తెస్తుందని ప్రయివేట్‌ వాతావరణ అంచనా ఏజెన్సీ స్కైమెట్‌ సోమవారం తెలిపింది. "ఎల్‌ నినో సంభావ్యత పెరుగుతోంది . రుతుపవనాల సమయంలో దాని సంభావ్యత ఎక్కువగా పెరుగుతోంది. ఎల్‌ నినో తిరిగి బలహీనమైన రుతుపవనాలను సూచించవచ్చు," అని స్కైమెట్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ జతిన్‌ సింగ్‌ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో రుతుపవనాల వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 94% ఉంటుందని స్కైమెట్‌ పేర్కొంది, ఉప-సమృద్ధి రుతుపవనాల మునుపటి వీక్షణను అలాగే ఉంచింది. జూన్‌లో ప్రారంభమయ్యే నాలుగు నెలల సీజన్‌లో 50 సంవత్సరాల సగటు 88 సెంటీమీటర్ల (35 అంగుళాలు)లో 96% , 104% మధ్య సగటు లేదా సాధారణ వర్షపాతం ఉండొచ్చని అంచనావేసింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత వాతావరణ శాఖ తన వార్షిక రుతుపవనాల సూచనను త్వరలో ప్రకటించనుంది. నీటిపారుదల సౌకర్యం లేని భారతదేశంలోని దాదాపు సగం వ్యవసాయ భూమి వరి, మొక్కజొన్న, చెరకు, పత్తి , సోయాబీన్స్‌ వంటి పంటలను పండించడం జూన్‌-సెప్టెంబర్‌ వర్షాలపై ఆధారపడి ఉంటుంది.

దేశంలోని ఉత్తర , మధ్య ప్రాంతాలు వర్షాభావానికి గురయ్యే ప్రమాదం ఉందని స్కైమెట్‌ అంచనా వేసింది. ఉత్తర భారత వ్యవసాయ క్షేత్రంగా పేరొందిన పంజాబ్‌, హర్యానా, రాజస్థాన్‌ , ఉత్తరప్రదేశ్‌లలో సీజన్‌ 2వ సగభాగంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు.

ఈలోపు అకాల వర్షాలు , వడగళ్ల వానలు పడ్డాయని తెలిపింది. భారతదేశం యొక్క సారవంతమైన ఉత్తర, మధ్య , పశ్చిమ మైదానాలలో గోధుమ వంటి పంటలను ఇవి దెబ్బతీశాయి, వాతావరణ సమతుల్యత లేకపోవటంతో.. వేలాది మంది రైతులు నష్టాలకు గురికావడం , ఆహార ధరల ద్రవ్యోల్బణం మరింత పెరిగే ప్రమాదం ఉన్నదని స్కైమెట్‌ రిపోర్టులో ప్రస్తావించింది.

ఐఎన్‌ఎస్‌ బ్రహ్మపుత్రలో ప్రమాదం.. ఓ అధికారి మృతి..

న్యూఢిల్లీ: భారత నౌకాదళానికి చెందిన గైడెడ్‌ మిసైల్‌ ఫ్రిగేట్‌ ఐఎన్‌ఎస్‌ బ్రహ్మపుత్రలో ప్రమాదం చోటు చేసుకొన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో 23 ఏళ్ల ఓ యువ అధికారి ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌక తీరరక్షణ విధుల్లో ఉండగా ప్రమాదం చోటుచేసుకొన్నట్లు సమాచారం. దీనిపై నౌకాదళ సీనియర్‌ అధికారి మాట్లాడుతూ "ఏప్రిల్‌ 8వ తేదీన ఐఎన్‌ఎస్‌ బ్రహ్మపుత్ర సముద్రంలో విధులు నిర్వహిస్తుండగా నౌకపై ప్రమాదం చోటు చేసుకొంది. ఈ ఘటనలో మోహిత్‌ అనే హల్‌ ఆర్టిఫిసియర్‌ 4 అధికారి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి గల కారణాలపై నౌకాదళం దర్యాప్తు చేపట్టింది" అని పేర్కొన్నారు.

కోవొవాక్స్‌ ధర రూ.225!

న్యూఢిల్లీ : దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతోన్నందున వ్యాక్సిన్‌ కంపెనీలు సొమ్ము చేసుకోవడానికి సిద్ధం అవుతున్నాయి. పెద్దల కోసం సీరమ్‌ ఇన్‌స్టిట్యూట్‌ అభివృద్ధి చేసిన హెటెరోలాగస్‌ బూస్టర్‌ డోస్‌ అయినా కోవో వాక్స్‌ను కోవిన్‌ పోర్టల్‌లో చేర్చడానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్‌ మాండవియా ఆమోదం తెలిపారు. కోవొవాక్స్‌ ఒక్క డోస్‌ ధరను రూ.225గా నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనికి జిఎస్‌టి అదనం. కోవోవాక్స ఆమోదం కోసం మార్చి 27న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సీరమ్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఇండియా (ఎస్‌ఐఐ) డైరెక్టర్‌ ప్రకాశ్‌ కుమార్‌ సింగ్‌ లేఖ రాశారు. ఆ తర్వాత ఈ నిర్ణయం జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కోవోవాక్స్‌కు జనవరి 16న డ్రగ్‌ కంట్రోలర్‌ జనరల్‌ ఆఫ్‌ ఇండియా (డిసిజిఐ) ఆమోదం తెలిపింది.

3వ తరగతి నుంచే టోఫెల్‌ పరీక్షలు

- విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్‌
- సబ్జెక్ట్‌ టీచర్లకు మద్రాస్‌ ఐఐటితో శిక్షణ
- సమీక్షలో సిఎం జగన్‌



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల స్థాయి విద్యార్థులకు టోఫెల్‌ పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మొత్తం మూడు దశల్లో ఈ పరీక్షలు ఉండాలని చెప్పారు. పాఠశాల విద్యపై సిఎం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు లిజనింగ్‌, రీడింగ్‌ నైపుణ్యాలపై టోఫెల్‌ పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి టోఫెల్‌ ప్రైమరీ సర్టిఫికెట్‌ ఇవ్వాలని అన్నారు. 6 నుంచి 10వ తరగతి వారికి లిజనింగ్‌, రీడింగ్‌, స్పీకింగ్‌ నైపుణ్యాలపై పరీక్ష జరగాలని తెలిపారు. ఈ పరీక్షల కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేలా ఇ-కంటెంట్‌ రూపొందించాలని ఆదేశించారు. పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్‌ ఉండాలని చెప్పారు. ప్రతి దశలోనూ చదువులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థిని ట్రాక్‌ చేస్తున్నామని, డ్రాప్‌ అవుట్‌ అనే ప్రశ్నే ఉత్పన్నం కాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సబ్జెక్టు టీచర్లకు బోధనా పద్ధతులపై ఐఐటి మద్రాస్‌ ఆధ్వర్యంలో సర్టిఫికెట్‌ శిక్షణ కోర్సుల విధానానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. పిల్లలకు ప్రతి సబ్జెక్టులోనూ పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మ్యాథ్స్‌, ఫిజిక్స్‌, కెమెస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు ఉంటుందన్నారు. పిల్లల సంఖ్యకు, వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని ఆదేశించారు. ఎక్కడా టీచర్లు సరిపోలేదన్న మాట రాకూడదని చెప్పారు. విద్యార్థులకు అందించిన ట్యాబులు ఎక్కడ రిపేరు వచ్చినా వెంటనే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాబుల సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు నెంబరును పాఠశాలల్లో ఉంచాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి అవసరమైన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తిచేయాలని ఆదేశించారు. రెండో దశ నాడు-నేడు పనులను సత్వరమే పూర్తిచేయాలని చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకెళు తున్నామని అధికారులు సిఎంకు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్‌ జవహర్‌ రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఎ సాంబశివారెడ్డి, పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ ప్రకాష్‌, కమిషనర్‌ ఎస్‌ సురేష్‌ కుమార్‌, ఇంటర్మీడియట్‌ విద్య కమిషనర్‌ ఎంవి శేషగిరి బాబు, అధికారులు కాటమనేని భాస్కర్‌, బి శ్రీనివాసులు, నిధిమీనా, దీవాన్‌ రెడ్డి, మనోహర్‌ రెడ్డి, బి ప్రతాప్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ అరకొరే

- సిఆర్‌డిఎ పెన్షన్లకు సామాజిక పెన్షన్‌ నగదు సర్దుబాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని 29 గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ అరకొరగా సాగింది. 10వ తేదీ దాటినా 50 శాతం మంది లబ్ధిదారులకు కూడా ఇంకా పెన్షన్‌ అందని పరిస్థితి నెలకొంది. ఇటు సిఆర్‌డిఎ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు రెండింటిలోనూ ఈ పరిస్థితే నెలకొంది. రాజధాని గ్రామాల్లో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) ప్రస్తుతం 17 వేలమంది వ్యవసాయ కూలీలకు రూ.2,500 చొప్పున ప్రతినెలా పెన్షన్లు అందిస్తోంది. దీంతోపాటు వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు రూ.2,750 చొప్పున సుమారు 10 వేలమందికి ప్రభుత్వం అందిస్తోంది. సామాజిక పెన్షన్లకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం, పేద కూలీలకు సంబంధించిన పెన్షన్‌ నిధులను విడుదల చేయలేదు. దీంతో అధికారులు సామాజిక పెన్షన్ల నిధులనే వ్యవసాయ కూలీలకు కూడా సర్దుబాటు చేశారు. ఈ నిధుల సర్దుబాటులో అందరికీ పెన్షన్లు అందని పరిస్థితి నెలకొంది. దీంతో ఒక్కో గ్రామంలో ఒక్కో వాలంటీరు పరిధిలో 30 నుంచి 40 మందికి పెన్షన్లు నిలిచిపోయాయి. సిఆర్‌డిఎ నిధులు విడుదల చేస్తే రెండు పెన్షన్లు కలిపి పంపిణీ చేయాలనే ఆలోచనతో కొన్నిచోట్ల అధికారులు రెండు పెన్షన్లను నిలిపివేశారు. పెన్షన్లు అందకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోపక్క వ్యవసాయ కూలీలకు పనులు కూడా దొరకని పరిస్థితి నెలకొంది.

2 నెలల్లో 2 వేల పెన్షన్లకు కోత

రాజధాని గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు అందించే పెన్షన్లలో రాష్ట్ర ప్రభుత్వం కోత విధించింది. గత డిసెంబరు వరకు లబ్ధిదారుల ఖాతాల్లో మూడు, నాలుగు నెలలకోసారి సిఆర్‌డిఎ పెన్షన్‌ నగదు జమచేసింది. ఖాతాల్లో వేసినప్పుడు 19 వేలమంది లబ్ధిదారులు పెన్షన్‌ పొందారు. ప్రస్తుతం ఖాతాల్లో కాకుండా సామాజిక పెన్షన్లు మాదిరిగానే లబ్ధిదారులకే నేరుగా పంపిణీ చేస్తోంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత 17 వేలమందికి పంపిణీ చేస్తోంది. పొలం ఉందని కొంతమందికి, వెయ్యి గజాల స్థలం ఉందని కొంతమందికి, కారు ఉందని మరికొంత మందికి, విద్యుత్‌ వాడకం 300 యూనిట్లు దాటిందని వివిధ కారణాలతో రెండు వేల మందికి కోత విధించింది. సిఆర్‌డిఎ చెప్పినట్లు తమకు పొలం, కారు లేదని లబ్ధిదారులు మొరపెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మంగళగిరి, తాడేపల్లి మండల పరిధిలోని రాజధాని గ్రామ ప్రజలకు మూడు నెలల చొప్పున, తుళ్లూరు మండల పరిధిలోని గ్రామ ప్రజలకు రెండు నెలల చొప్పున కోతలు విధించింది.

కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో విజయం టిడిపిదే అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, నేతలతో టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిసారించాలని అచ్చెన్నాయుడు అన్నారు. కుటుంబ సాధికార సారథుల పని వీలైనంతగా పూర్తిచేయాలని తెలిపారు. ఓటర్‌ వెరిఫికేషన్‌ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ సన్నద్ధంగా ఉందనే సంకేతం ప్రజల్లోకి బలంగా వెళ్లేలా పనిచేయాలని సూచించారు. యువగళం పాదయాత్రతో ప్రజలకు లోకేష్‌ బాగా దగ్గరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ, కెఎస్‌ జవహర్‌, ప్రత్తిపాటి పుల్లారావు, పీతల సుజాత, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌, అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యుత్‌ రంగంపై శ్వేతపత్రం : కన్నా డిమాండ్‌

రాష్ట్ర విద్యుత్‌ రంగం స్థితిగతులు, విద్యుత్‌ కొనుగోళ్లు, ప్రజలపై పడిన భారంపై పూర్తి వాస్తవాలతో వైసిపి ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్‌ చేశారు. విద్యుత్‌ రంగాన్ని అడ్డుపెట్టుకుని సిఎం సాగించిన దోపిడీ ప్రజలకు తెలియాలంటే తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిమాండ్‌ చేశారు. విద్యుత్‌ రంగాన్ని జగన్‌ సర్వనాశనం చేశారని విమర్శించారు. నారా లోకేష్‌ పాదయాత్ర సజావుగా సాగేలా రక్షణ ఏర్పాట్లు చేయాలని డిజిపికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమవారం లేఖ రాశారు. జగన్‌కు మైనార్టీల ఓట్లు మాత్రమే కావాలని, వారి సంక్షేమం, అభివృద్ధి పట్టవని టిడిపి అధికార ప్రతినిధులు ముస్తాక్‌ అహ్మద్‌, సయ్యద్‌ రఫీ విమర్శించారు.

తెలంగాణ నుంచి ఎటువంటి ప్రకటనా లేదు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ ఆసక్తి వ్యక్తీకరణ బిడ్‌లో పాల్గొనడంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌

19న భావనపాడు పోర్టు, 3న భోగాపురం ఎయిర్‌ పోర్టుకు శంకుస్థాపన

ప్రజాశక్తి- నౌపడ (శ్రీకాకుళం జిల్లా), భోగాపురం (విజయనగరం జిల్లా)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ ఆసక్తి వ్యక్తీకరణ బిడ్‌లో పాల్గొంటామని తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటనా రాలేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నుంచిగాని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ నుంచిగాని ఏ ప్రకటనా లేకుండా దానిపై ఏం మాట్లాడగలమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలోని మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో భావనపాడు పోర్టు పైలాన్‌ ఆవిష్కరణ, హెలిప్యాడ్‌, భూమి పూజ చేసే ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో అమర్‌నాథ్‌ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయొద్దని చెప్తోన్న కెసిఆర్‌... బిడ్‌ దాఖలు చేస్తామని చెప్పడమంటే విక్రయించాలన్న ఉద్దేశమే కదా అని వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ అని చెప్పారు. స్టీల్‌ప్లాంట్‌ అప్పులు వేరు, నష్టం వేరు అని, చాలా పరిశ్రమలకూ అప్పులు ఉన్నాయని తెలిపారు. నష్టాల నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేయాలి తప్ప, ప్రయివేటీకరించడం సరికాదన్నారు. భావనపాడు పోర్టుకు ఈ నెల 19న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే నెల మూడున శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని మంత్రి అమర్‌నాథ్‌ చెప్పారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి సేకరించిన భూములను, ట్రంపెట్‌ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని, ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. అంతకుముందు జిల్లా పరిషత్తు చైర్మన్‌ మజ్జి శ్రీనివాసరావు, ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్‌, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు. శంకుస్థాపన, ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు.

కేటాయింపులే.. ఖర్చేదీ?

మధ్యాహ్న భోజనానికి నిధులు కరువు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

విద్యకు తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వైసిపి ప్రభుత్వం చెబుతున్న దానికి, వాస్తవిక పరిస్థితికి తేడా ఉంది. బడ్జెట్‌లో ఈ రంగానికి గత నాలుగేళ్లుగా జరిపిన కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయకపోవడమే ఇందుకు నిదర్శనం.

నాడు-నేడు పథకంలో భాగంగా నాలుగేళ్లలో మొత్తం రూ.పది వేల కోట్లు కేటాయించినప్పటికీ రూ.7,872 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే రూ.2,128 కోట్లు మురగబెట్టారన్న మాట. ఒక్క 2020-21 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే కేటాయింపులు కన్నా ఎక్కువ నిధులు ఖర్చు చేశారు. ఆ ఏడాది రూ.1,500 కోట్లు కేటాయించగా, రూ.3,122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.1,500 కోట్లు కేటాయించగా, రూ.వంద కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తేలాయి. పేద విద్యార్థుల కోసం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం వ్యయం కూడా తక్కువగా నమోదవుతోంది. ఈ నాలుగేళ్లలో రూ.6,155 కోట్లు కేటాయించగా, అందులో రూ.3,736 కోట్లు మాత్రమే వ్యయం జరిగింది. ప్రతి ఏడాదీ కేటాయింపుల కన్నా వ్యయం తక్కువగా ఉన్నట్లు కనిపించింది. అందుకే ఈ పథకంలో వంట వారికి, నిర్వహణకు కూడా నిధులు చాలని పరిస్థితి నెలకొనడం, దీనిపై ఆందోళనలు కూడా చోటుచేసుకోవడం గమనార్హం.

రంగాల వారీ కేటాయింపులు, ఖర్చు వివరాలు

నాడు నేడు

సంవత్సరం	కేటాయింపు (రూ.కోట్లలో)	ఖర్చు
2019-20	1,500	100
2020-21	1,500	3,122
2021-22	3,500	2,750
2022-23	3,500	2,000
మొత్తం	**10,000**	**7,872**

మధ్యాహ్న భోజనం

సంవత్సరం	కేటాయింపు	వ్యయం
2019-20	1,077	902
2020-21	1,475	656
2021-22	2,007	1,539
2022-23	1,596	1,539
మొత్తం	**6,155**	**3,736**

మామిడి రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మామిడి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్‌ రైతు సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు ఉద్యానవనశాఖ కమిషనరు ఎస్‌ఎస్‌ శ్రీధర్‌ను పిడిఎఫ్‌ ఎమ్మెల్సీ కెఎస్‌ లక్ష్మణరావుతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో మామిడి పంట ఉందని తెలిపారు. పంటకు గులాబి పురుగు, తామర పురుగు, ముడ్డిపుచ్చు తెగులు సోకి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. పూత, పిందె నల్లగా మాడి రాలిపోయాయని తెలిపారు. ఎన్‌టిఆర్‌ జిల్లాలో పంటను ఉద్యానవనశాఖ అధికారులు, మామిడి పరిశోధనా కేంద్రం అధికారులు చూసి పలు సూచనలు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని వివరించారు. మార్చిలో కురిసిన అకాల వర్షాలకు, గాలి దుమ్ములకు పంట మొత్తం రాలిపోయిందని తెలిపారు. నష్టపోయిన మామిడి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, తోటలకు వాతావరణ బీమా వర్తింజేయాలని డిమాండ్‌ చేశారు. అధికారుల బృందాన్ని వెంటనే పంపి, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని నాయకులకు కమిషనరు శ్రీధర్‌ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్‌ నాయకులు వై కేశవరావు, నాయకులు మర్రాపు సూర్యనారాయణ, పివి ఆంజనేయులు, సిహెచ్‌ వీరారెడ్డి, జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాటాల విక్రయంతోనే నిధులు వచ్చాయి

అదాని గ్రూపు వెల్లడి

న్యూఢిల్లీ : తమ కంపెనీల్లోని పలు వాటాలను విక్రయించడం ద్వారా 2.87 బిలియన్‌ డాలర్ల (దాదాపు రూ.23వేల కోట్లు) నిధులు సమకూరాయని అదాని గ్రూపు ప్రకటించింది. 2019 నుంచి తమ కంపెనీల్లోని వాటాలను అమ్మగా వచ్చిన ఈ నిధులనే తిరిగి తమ ప్రమోటర్లు పెట్టుబడిగా పెట్టారని పేర్కొంది. అదాని ఆర్థిక అవకతవకలు, ఎకౌంటింగ్‌ మోసాలకు పాల్పడుతున్నారని హిండెన్‌బర్గ్‌ ఆరోపణల అనంతరం రాహుల్‌ గాంధీ అదాని గ్రూపు నిధులపై ప్రశ్నించారు. అదానీ డొల్ల కంపెనీల్లోకి రూ.20,000 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని పలు వేదికలపై నిలదీశారు. రాహుల్‌ పేరు ఎత్తకుండా అదాని గ్రూపు సోమవారం ఈ ప్రకటన చేసింది. "మేం నియంత్రణ సంస్థల నిబంధనలన్నింటినీ పాటిస్తున్నాం. అదేవిధంగా ప్రమోటర్ల వాటా, నిధుల సమీకరణకు సంబంధించి ఎలాంటి సమాచారాన్నీ దాచిపెట్టడం లేదు" అని తెలిపింది.

ఉక్కు దీక్షలకు మద్దతు తెలుపుతూ అభివాదం చేస్తున్న బిఆర్‌ఎస్‌ నేతలు తోట చంద్రశేఖర్‌, రావెల కిశోర్‌బాబు

'ఉక్కు' ప్రయివేటీకరణను అడ్డుకుంటాం : బిఆర్‌ఎస్‌

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్‌ స్టీల్‌ప్లాంట్‌ ప్రయివేటీకరణను అడ్డుకుంటామని బిఆర్‌ఎస్‌ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు అన్నారు. వైజాగ్‌ స్టీల్‌ప్లాంట్‌ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 788వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ దీక్షలకు బిఆర్‌ఎస్‌ తరుపున సంఘీభావం ప్రకటిస్తూ నేతలు మాట్లాడారు. స్టీల్‌ ప్లాంట్‌ను భావితరాలకు ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. విశాఖ ఉక్కుపై జరుగుతున్న రాజకీయాలను అడ్డుకొని తీరుతామని తెలిపారు. ప్రయివేటీకరణ ఒక క్రూరమైన చర్యని అన్నారు. కావాలనే కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని విమర్శించారు. స్టీల్‌ కార్మికులు కష్టపడి రూ. మూడు లక్షల కోట్లకు ఆస్తులను పెంచారని, వాటిని కబ్జా చేయడం కోసమే బిజెపి కుట్రలు పన్నుతోందని తెలిపారు. అదానీ బొగ్గు దిగుమతులకు స్టీల్‌ప్లాంట్‌ భూములు అవసరమని, అందుకే ప్లాంట్‌ను ఆయనకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ప్రజల ఆకాంక్షను గుర్తించి ఉక్కు ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, ప్లాంటుకు సొంత గనులు కేటాయించాలని, రూ.ఐదు వేల కోట్ల వర్కింగ్‌ క్యాపిటల్‌ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్‌ చేశారు. ప్రజల ఆస్తులను ప్రయివేటు శక్తులకు అప్పగించే కుట్రకు పెట్టిన పేరే డిజిన్వెస్ట్‌మెంట్‌ అని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం వైజాగ్‌ స్టీల్‌ప్లాంట్‌పై చేతులెత్తేసిందని, ఈ క్రమంలోనే ఈ పరిశ్రమను కాపాడేందుకు కెసిఆర్‌ ముందుకు వచ్చారని తెలిపారు. దీక్షల్లో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె అయోధ్యరాం, డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్‌ పాల్గొన్నారు.

కరోనా బాధిత కుటుంబాలకు పరిహారం త్వరగా అందించండి

- ఎపికి సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కరోనా బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత త్వరగా పరిహారం అందజేయాలని ఆంధ్రప్రదేశ్‌ న్యాయ సేవల సంస్థ సభ్య కార్యదర్శిని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. బాధిత కుటుంబాలకు ఎపి ప్రభుత్వం పరిహారం అందజేయకపోవడంపై సుప్రీం కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. కరోనా బాధిత కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలంటూ గతంలోనే న్యాయస్థానం ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఇప్పటికి ఏడు వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయంటూ సుప్రీం కోర్టులో టిడిపి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ కోర్టు ధిక్కరణ పిటిషన్‌ దాఖలు చేశారు. జస్టిస్‌ ఎంఆర్‌ షా, జస్టిస్‌ సిటి రవి కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం పిటిషన్‌ను విచారణ చేపట్టింది. పిటిషనరు తరపున న్యాయవాది గౌరవ్‌ బన్సల్‌ వాదనలు వినిపిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏడు వేల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. పరిహారం సకాలంలో అందకపోతే న్యాయ సేవల సంస్థ సభ్య కార్యదర్శిని ఆశ్రయించాలని సూచించాం కదా? అని ప్రశ్నించింది. సామాన్య కుటుంబాల వారు ఆశ్రయించడం కష్టమని, రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో స్పందించాలని న్యాయవాది కోరారు. స్పందించిన ధర్మాసనం పరిహారం చెల్లింపు అంశంపై తాము గతంలోనే న్యాయ సేవల అథారిటీతోపాటు ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేశామని గుర్తు చేసింది. వేల సంఖ్యలో దరఖాస్తులను పెండింగ్లో పెట్టడం సరికాదని న్యాయవాది అన్నారు. స్పందించిన ధర్మాసనం బాధితులకు త్వరగా పరిహారం అందేలా చూడాలంటూ ఆంధ్రప్రదేశ్‌ న్యాయ సేవల సంస్థ సభ్య కార్యదర్శిని ఆదేశిస్తూ కేసు విచారణను ముగించింది.

దేశవ్యాప్తంగా కోవిడ్‌ మాక్‌ డ్రిల్‌

- మంచి ప్రతిస్పందన వచ్చిందన్న ప్రభుత్వం
- ఉదాసీనత కూడదన్న ఐఎంఎ

న్యూఢిల్లీ : దేశంలో కోవిడ్‌ కేసులు పెరుగుతున్న తరుణంలో కోవిడ్‌ సన్నద్ధతను పరీక్షించేందుకు దేశవ్యాప్తంగా ప్రధాన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సోమవారం మాక్‌ డ్రిల్‌ నిర్వహించారు. రాజస్థాన్‌, మధ్యప్రదేశ్‌, బీహార్‌, కర్ణాటక, ముంబయిల్లో పలు ఆస్పత్రుల్లో ఈ డ్రిల్స్‌ జరిగాయి. ఢిల్లీలోని రామ్‌ మనోహర్‌ లోహియా ఆస్పత్రిలో డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్‌ మాండవీయ స్వయంగా వీక్షించారు. నాణ్యత కలిగిన క్లినికల్‌ పద్ధతులను, ఇన్ఫెక్షన్‌ నియంత్రణా చర్యలను, ఆస్పత్రి నిర్వహణను, పారిశుధ్య క్రమాన్ని, రోగికి ప్రాముఖ్యతనిచ్చే నిబంధనలను పాటించేలా ఆస్పత్రులు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మాక్‌ డ్రిల్స్‌కు దేశవ్యాప్తంగా మంచి ప్రతిస్పందన లభించిందని, మంత్రులు, సీనియర్‌ అధికారులు ఆస్పత్రుల్లో ఏర్పాట్లను సమీక్షించారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. కొత్తగా తలెత్తిన కరోనా వైరస్‌ వేరియంట్‌ ఎక్స్‌బిబి.1.16 కారణంగా ఇటీవల కేసులు బాగా పెచ్చరిల్లుతున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ వేరియంట్‌ మ్యుటేషన్లు జరిగి కొత్త రకం పుట్టుకొచ్చిందని ఆ వైరస్‌కు సంబంధించిన కేసులే దేశంలో వివిధ ప్రాంతాల్లో వంద వరకు నమోదయ్యాయని ఆ ప్రకటన తెలిపింది. ఒమిక్రాన్‌ వేరియంట్లలో ఎక్స్‌బిబి అనేది ప్రస్తుతం బాగా ప్రబలుతోంది. గత 15 మాసాల్లో దీనికి సంబంధించి 400 కేసులు గుర్తించారు. వీటిల్లో 90శాతం ఎక్స్‌బిబి వే. కోవిడ్‌ వ్యాక్సిన్‌ను, బూస్టర్‌ డోస్‌ను తీసుకోవాల్సిందిగా ఇండియన్‌ మెడికల్‌ అసోసియేషన్‌ (ఐఎంఎ) సిఫార్సు చేసింది. యాంటీబయాటిక్స్‌కు ఇందులో ఎలాంటి పాత్ర లేదని తెలిపింది. రోజూ క్రమం తప్పకుండా ఉప్పునీరును పుక్కిలించడం వల్ల కరోనా వైరస్‌ రాకుండా రక్షణ వుంటుందనడానికి ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. ఇటీవల కాలంలో కోవిడ్‌ జాగ్రత్తలు పాటించడంలో ఉదాసీనత కారణంగానే కేసుల సంఖ్య పెరిగిందని తెలిపింది. పరీక్షలు ఎక్కువగా చేయకపోవడం, జాగ్రత్తలు సరిగా పాటించకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా వున్నాయని ఐఎంఎ తెలిపింది. లక్షణాలున్న వారు పరీక్షలు చేయించుకోవడానికి తిరస్కరించడంతో వైరస్‌ బయటకు తెలియకుండానే వ్యాప్తి చెందడానికి కారణమవుతోందని పేర్కొంది. వృద్ధులు, గర్భవతులు, తీవ్ర జబ్బులతో బాధపడుతున్న వారికి కోవిడ్‌ ముప్పు నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరముందని ఐఎంఎ పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో 'ఉక్కు'పై సిఎం స్పందించాలి

మొదటిపేజి తరువాయి

కోరారు. అలా చేయకుండా మౌనంగా ఇలాగే ఉంటే కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయిందని భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ భవితవ్యంపై తక్షణం స్పందించి కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

జగన్‌కు రాజకీయ ఆత్మహత్యే శరణ్యం : సిపిఐ

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఈవోఐ బిడ్‌లో తెలంగాణా ప్రభుత్వం పాల్గొనేందుకు చొరవచూపడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిగ్గుపడాల్సిన అంశమని, తెలంగాణా బిడ్‌ను దక్కించుకుంటే జగన్‌కు రాజకీయ ఆత్మహత్యే శరణ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ మేరకు కె.రామకృష్ణ సోమవారం ప్రకటన విడుదల చేశారు. 788 రోజులుగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటం చారిత్రాత్మకంగా కొనసాగుతోందని, ఎపి వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు విశాఖ స్టీల్‌ ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అయినా వైసిపి ప్రభుత్వంలో చలనం లేదని, తెలంగాణా ప్రభుత్వం బిడ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ, ఎపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో 32 మంది ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా ఎపి ఎంపిలంతా ఇప్పటికైనా గళమెత్తాలని డిమాండ్‌ చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా స్పందించాలని, కేంద్రంపై ఒత్తిడి పెంచి విశాఖ ఉక్కుఫ్యాక్టరీని అమ్మకుండా ఆపాలని కోరారు.

మృతి చెందిన గొర్రెల వద్ద రోదిస్తున్న కాపర్లు

పిడుగు పాటుకు 28 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం, పలాస (శ్రీకాకుళం జిల్లా)

పిడుగుపాటుకు 28 గొర్రెలు మృతి చెందిన ఘటన శ్రీకాకుళం జిల్లా పలాస మండలం సున్నాడా క్వారీ వద్ద సోమవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం... పలాస ఉదయపురానికి చెందిన డొక్కరి రాజారావు, పాపారావు, కోరాడ సోమయ్య, డి శివ, మాలయ్య, జగన్నాథపురానికి చెందిన బి సూర్యనారాయణ సుమారు 450 గొర్రెలను సోమవారం మేతకు తీసుకెళ్లారు. సాయంత్రం గంట పాటు కురిసిన వర్షంతో పాటు పిడుగు పడడంతో వార్కి చెందిన 28 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల మృతితో పాడి రైతులు లబోదిబోమన్నారు. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ ఎడి పోతనపల్లి చంద్రశేఖర్ గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. రూ.మూడు లక్షలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

ఇచ్ఛాపురంలో 50 బస్తాల ధాన్యం దగ్ధం

ఈ నెల 4వ తేదీన పిడుగు పాటుకు 50 బస్తాల ధాన్యం దగ్ధమైన విషయం ఆలస్యంగా సోమవారం గుర్తించారు. పట్టణంలోని కంద్రవీధికి చెందిన నేపిరీ దేవికి చెందిన పాతర ధాన్యం నుంచి పొగలు వచ్చాయి. సోమవారం ఆమె పాతర తొలగించి చూడగా 50 బస్తాల ధాన్యం అగ్నికి ఆహుతయ్యాయి. వ్యవసాయ సిబ్బంది పరిశీలించి, రెవెన్యు అధికారులకు సమాచారం ఇచ్చారు.

పోలవరం నిర్వాసితుల పక్షాన తుది దాకా పోరాడతాం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి
- సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పోలవరం నిర్వాసితులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎంతవరకైనా పోరాటం చేస్తామని ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ తెలిపారు. కుక్కునూరు మండలంలో 41.15 కాంటూరులో అదనంగా చేర్చిన పది గ్రామాల్లో సర్వే చేసి తక్షణమే పరిహారం ఇప్పించాలంటూ నిర్వాసితుల సంఘం నాయకులు ఎర్రంశెట్టి నాగేందరరావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఏలూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘంతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ సాబ్జి మాట్లాడుతూ పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, అందుకే విభజన చట్టంతో జాతీయ ప్రాజెక్టుగా చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితుల గోడు ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. అప్పుడు టిడిపి, ఇప్పుడు వైసిపి అదేవిధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. పోలవరానికి నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద తక్షణం రూ.29 వేల కోట్లను కేంద్రం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం, ఇళ్లు ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలోనూ కొండలపై గడపాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ పోలవరం నిర్మాణం పూర్తవుతున్నా నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వలేదన్నారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని పునరావాసం ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతేడాది జులైలో వచ్చిన వరదలకు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలూ మునిగిపోయాయని తెలిపారు. పది గ్రామాలను 41.15 కాంటూరులోకి చేర్చినట్లు చెబుతున్నా గ్రామసభలు పెట్టి అవార్డు ప్రకటించలేదన్నారు. ఇంకా మరికొన్ని గ్రామాలను చేర్చకుండా వదిలేశారని తెలిపారు. ఆయా గ్రామాలనూ చేర్చి 2013 భూసేకరణ చట్టప్రకారం భూమికి భూమి, ఇల్లు వంటి అన్ని పరిహారాలూ ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పునరావాసం కల్పించకుండా ముందుకు సాగితే ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి కిశోర్, ఎపి వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు కె శ్రీనివాసులు, నిర్వాసితుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైతే ట్రాఫిక్ ఇబ్బందులొస్తాయ్

- కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో కోడికత్తితో జరిగిన హత్యాయత్నం కేసులో విచారణకు హాజరుకాలేనని ఎన్ఐఎ కోర్టులో సిఎం జగన్ పిటిషన్ దాఖలు చేశారు. 2019 ఎన్నికలకు ముందు సంచలనం సృష్టించిన ఈ కోడి కత్తి కేసులో జగన్‌మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరు కావాల్సిందేనని విజయవాడలోని ఎన్ఐఎ కోర్టు ఇటీవల ఆదేశించింది. తాను హాజరైతే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, ఈ కేసుకు సంబంధించి అడ్వకేట్ కమిషనరు ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని సోమవారం దాఖలు చేసిన పిటిషన్‌లో సిఎం పేర్కొన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి వుందని, పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశాలు వున్నాయని తెలిపారు. కోర్టుకు ముఖ్యమంత్రి హాజరైతే భద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తును లోతుగా జరపాలంటూ మరో పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. సిఎం దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఈ నెల 13న విచారణ జరుపుతామని ఎన్ఐఎ కోర్టు తెలిపింది.

సాక్షి సర్క్యులేషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సాక్షి సర్క్యులేషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. గ్రామం, వార్డు వాలంటీర్లతో సాక్షి దినపత్రిక చందాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వును నిలిపివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును రామోజీరావుకు చెందిన ఉషోదయ సంస్థ యాజమాన్యంలోని ఈనాడు పబ్లికేషన్ ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ ఈనాడు పబ్లికేషన్ సుప్రీంను ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను సోమవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ నరసింహతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ జోక్యం చేసుకుని రాష్ట్రం ఒక వార్తాపత్రికను ప్రాధాన్యత వార్తాపత్రికగా చేయకూడదని అన్నారు. వాలంటీర్లకు ఇచ్చే రూ.200 ఒక వార్తాపత్రిక కోసమని చాలా స్పష్టంగా తెలుస్తుందన్నారు. దీనికి స్పందించిన ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిఎస్ వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. దీన్ని రూ.210 చేస్తామని అన్నారు. సిజెఐ జోక్యం చేసుకుని ఇందులోకి ఎవరు వస్తారని ప్రశ్నించగా, అందరూ వస్తారని వైద్యనాథన్ బదులిచ్చారు. వాలంటీరును ఎలా ఎంపిక చేస్తారని సిజెఐ ప్రశ్నించారు. ఈనాడు తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ జోక్యం చేసుకుని వాస్తవానికి వీరు రాజకీయ కార్యకర్తలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు జారీ చేసిన ధర్మాసనం, అఫిడవిట్ దాఖలు చేయడానికి రాష్ట్రానికి సమయం ఇచ్చింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది.

పిఆర్‌సి బకాయిలు చెల్లించాలి

- ఎన్ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించి ఎనిమిది నెలల పిఆర్‌సి బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ (ఎన్ఎంయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 2022 జనవరి ఒకటి నుంచి ఆగస్టు 31 వరకు ఎనిమిది నెలల పిఆర్‌సి బకాయిలు రావాల్సి వుందని వివరించారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 6న ఆదేశాలు వచ్చినా.. అమలు కావడం లేదని వివరించారు.

మే 22, 23న విశాఖలో ఎల్ఐసి ఎఓఐ జాతీయ మహాసభ

- లోగోను ఆవిష్కరించిన నేతలు

లోగోను ఆవిష్కరిస్తున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎఓఐ) ఆరో జాతీయ మహాసభ వచ్చే నెల 22, 23న విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్నాయని మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తెలిపారు. సోమవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎల్ఐసిని కాపాడుకోవాలి.. ఏజెంట్లను రక్షించుకోవాలి' అన్న నినాదంతో 2003లో సంఘం ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ ఎల్ఐసిని కాపాడుతూ, ఏజెంట్ల హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. రూ.32 లక్షల కోట్లు కలిగిన ఎల్ఐసిని బలహీనపరిచేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. ఐపిఓ పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఐపిఓ నుంచి ఎల్ఐసిని రక్షించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు. ఈ మహాసభ దేశవ్యాప్తంగా 12 లక్షల మంది ఏజెంట్లుకు ప్రాతినిధ్యం వహిస్తూ.. 600 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలను ఈ మహాసభలో రూపొందిస్తామన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటం స్ఫూర్తితో ఎల్ఐసి రక్షణ కోసం పోరాటం జరగనుందని చెప్పారు. మహాసభ జయప్రదానికి విశాఖ కార్మిక వర్గం, ప్రజానీకం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఎఓఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎల్.మంజునాథ్, జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్.నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షులు టి.కోటేశ్వరరావు, విశాఖ డివిజన్ కార్యదర్శి ఠాగూర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘం ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వంద మందితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్యాట్రన్స్‌గా ఎల్ఐసి ఎఓఐ జాతీయ అధ్యక్షులు బాసుదేబ్ ఆచార్య, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా మాజీ ఎంపి ఎ.సంపత్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పిజి.దిలీప్, చైర్మన్‌గా సిఐటియు ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ఉంటారు. వైస్ చైర్మన్లుగా మంజునాథ్, ఎం.సూర్యారావు, వేణు, నాగరాజు, పోలయ్య, జనరల్ కన్వీనర్‌గా పిఎల్.నర్సింగరావు, కన్వీనర్‌గా ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారిగా ఠాగూర్, తదితరులు ఈ కమిటీలో ఉన్నారు.

విద్యావ్యవస్థను పటిష్టం చేస్తాం

యువగళంలో లోకేష్ హామీ

సోదనపల్లి గ్రామ శివారులో గొర్రెల పెంపకందారులతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి - శింగనమల (అనంతపురం)

తాము అధికారంలోకి రాగానే నాణ్యమైన విద్యను తీసుకొచ్చి, విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ హామీనిచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర 66వ రోజు సోమవారంఅనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో కొనసాగింది. సోదనపల్లి క్రాస్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. సోదనపల్లి గ్రామ శివారులో గొర్రెల పెంపకందారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దమట్లగొందిలో యాదవ సామాజిక తరగతులతో, చిన్నమట్లగొందిలో స్థానికులతో మాటామంతీ, సలకంచెరువులో గాండ్ల, ఎస్‌సి సామాజిక తరగతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బాధ్యతను అధికారంలోకి రాగానే టిడిపి తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులు చదువుతున్న సిలబస్ చాలా ఏళ్లకాలం నాటిదని, దానిని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ విద్యా వ్యస్థను మారుస్తామని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు రెండు కలిసి వెళ్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. గొర్రెల పెంపకందారులకు సబ్సిడీ పథకాలను అందిస్తామని హామీనిచ్చారు. సోదనపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర ఉల్లికల్లు గ్రామానికి చేరుకుంది. మంగళవారం ఉల్లికల్లు నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణి, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ఎంఎస్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొండేపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాకొద్దు

- వైసిపి కేంద్ర కార్యాలయం ముందు నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిని మార్చాలంటూ తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయం ఎదుట ఆ పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు. కొండేపి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ టిడిపితో కుమ్మక్కయ్యారని, తక్షణమే ఆయనను మార్చాలని కార్యాలయం ముందు సోమవారం బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. 'మాకొద్దు ఈ ఇన్‌ఛార్జి... తెలుసుకో జగనన్న' పేరుతో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఇన్‌ఛార్జిని మార్చాల్సిందేనని కొండేపి నియోజకవర్గం నుంచి వచ్చిన మండల నాయకులు, కార్యకర్తలు పట్టుబట్టారు.

కొండేపి నియోజవర్గంలో చాలా కాలంగా వైసిపిలో అంతర్గత కలహాలున్నాయి. ప్రస్తుత ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబుకు, మాజీ ఇన్‌ఛార్జి వెంకయ్యకు మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. మరో ఏడాది కాలంలో ఎన్నికలు రానుండటంతో నియోజకవర్గంపై పట్టుకోసం ఇన్‌ఛార్జి, మాజీ ఇన్‌ఛార్జి ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే వెంకయ్య వర్గం వైసిపి కార్యాలయం ముందు నిరసనకు దిగినట్లు తెలిసింది.

తెలుగు మహిళా నాయకులు కల్యాణి అరెస్టు

- సబ్ జైలుకు తరలింపు
- చంద్రబాబు ఖండన

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్)/అమరావతి బ్యూరో

కల్యాణిని అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

టిడిపి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20న గన్నవరంలో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన గొడవలకు సంబంధించి టిడిపి అధికార ప్రతినిధి పట్టాభితోపాటు కల్యాణి అల్లర్లు సృష్టించి సిఐను గాయపరిచారన్న అభియోగంపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. కోర్టు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించడంతో ఆమె అప్పటి నుండి అజ్ఞాతంలో ఉన్నారు. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్లోని తన నివాసంలో ఉన్నట్లు సమాచారం అందంతో గన్నవరం ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది తెల్లవారుజామునే ఆమె ఇంటికి వెళ్లారు. అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులకు, ఆమె కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. చివరికి కల్యాణిని అరెస్టు చేసి గన్నవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 రోజులు ఆమెకు రిమాండ్ విధించారు. విజయవాడలోని సబ్ జైలుకు ఆమెను తరలించారు. కల్యాణి అరెస్టును టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఖండించారు. తప్పుడు కేసులు పెట్టడమేగాక బెడ్ రూంలోకి చొరబడి ఆమెను ఏదో ఉగ్రవాదిలా అరెస్టు చేయడం దారుణమని చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నించిన మహిళపై హత్యాయత్నం కింద కేసు పెట్టి ప్రతాపం చూపడం సిగ్గుచేటని విమర్శించారు. కల్యాణి అక్రమ అరెస్టు రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనమని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళ్యాణిని తక్షణమే విడుదల చేసి, అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఓ మహిళ పట్ల ఇంత దారుణంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చారని నారా లోకేష్ విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి పీతల సుజాత విలేకరుల సమావేశంలో విమర్శించారు. జగన్ పైశాచిక పాలనకు, సైకోయిజానికి పరాకాష్ట అని తెలుగు మహిళా విభాగం అధ్యక్షులు వంగలపూడి అనిత ఆరోపించారు.

ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss
Ideas create, values protect
రిజిస్టర్డు ఆఫీసు: టవర్-3, వింగ్"బి", కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070.
రీజినల్ ఆఫీస్ చిరునామా: మెసెర్స్. ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, నం.7-1-24/ఆర్‌టి/101 నుండి 104 4వ అంతస్తు, రొక్సానా టవర్స్, బ్లాక్-బి, గ్రీన్ లాండ్స్ సిగ్నల్, బేగంపేట, హైదరాబాద్-500016.

సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) ఆర్డినెన్స్, 2002 (2002 యొక్క ఆర్డర్ 3) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించినట్లుగా రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేసి, అది స్వీకరించబడినప్పటి నుండి 60 ...

స్వాధీనతా తేది: 6-ఏప్రిల్-2022

సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు: షెడ్యూల్ ఆస్తి: కృష్ణ 521101, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ, ఐటిఐ రోడ్డు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.12-191, విస్తీర్ణం 281 చ.గ.లు. లేదా 236.040 చ.మీ.లు. రెసిడెన్షియల్ సైట్‌తో కలిసి ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 344.5 చ.అ.లు. మరియు ఆర్.ఎస్.నం.428/1లో బునాలో పొదిగిన ఇంటి నిర్మాణాలు ప్లింత్ ఏరియా 258.5 చ.అ.లు., వార్డు నం.12, మూల్యాంకనం నం.2701, సరిహద్దులు: తూర్పు: 3 1/2 వెడల్పు బజార్ మరియు ఇతరుల కొంత విస్తీర్ణం, పడమర: మద్దినేని వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: మద్దినేని కలగర వెంకయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మద్దినేని వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల ఆస్తి.

ప్రదేశం: కృష్ణ,
తేది: 11.04.2023
సం/- అధీకృత అధికారి
ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation
ఇబ్రహీంపట్నం శాఖ
వి.టి.పి.యస్ రోడ్డు, సెక్యూరిటీ కాలని ఎదురుగ, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా-521456. ఫోన్:0866-2882268.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

1) ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ సాయి బోటిక్ & టైలరింగ్ మగ్గం వర్క్స్, (ప్రో: సుందరదాసు సుజాత, 2) శ్రీ సుందరదాసు సురేష్, తండ్రి: ప్రసాద్, 3) శ్రీమతి సుందరదాసు సుజాత, భర్త: యస్.సురేష్, 20-28/1, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
స్థిరాస్థి వివరములు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామం & పంచాయతి, ఆర్.యస్.నెం.92/1 లో మొత్తం 290.4 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా గల 96.8 చ॥గ॥లలో డోర్.నెం.20-28/1 (కొంత)లో 1144 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల క్రింది అంతస్తు ఆర్.సి.సి భవనం ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ టూ స్కై, పడమర: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: ఓపెన్ టూ స్కై, దక్షిణం: ఓపెన్ టూ స్కై. రిజర్వు ధర: రూ. 23,60,000/- ...
డిమాండ్ నోటీసు తేది: 05-08-2022, స్వాధీనత నోటీసు తేది: 29-10-2022.

2) ... డిమాండ్ నోటీసు తేది: 25-11-2022, స్వాధీనత నోటీసు తేది: 01-02-2023.

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన ...

తేది : 06-04-2023
ప్రదేశం : ఇబ్రహీంపట్నం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

AMRAVATHI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED
LENIN CENTRE, GOVERNORPET, VIJAYAWADA-520002(A.P.)

E Procurement Tender Notice
Lr. No.MAU61-USI0TT(CITIIS)/2/2023-IFR1, Dt:10.04.2023
Name of Work :" ASSCCL-CITIIS Wing-" Holistic development of Anganwadi Center at Malkapuram and Rayapudi Villages under CITIIS (City Investments to Innovate, Integrates and Sustain) Challenge Project, Amaravathi, Andhra Pradesh".

NIT No	Name of the Work	Estimated Amount
23/MAU61USI0HB (BG)/4(B)/2023-IFR1	Providing Furniture and Play equipement for Children to MPP Elementary School at Malkapuram (V), Thulluru Mandal Under CITIIS Challenge, Pilot Project.	Rs.8.00 Lakhs
24/MAU61USI0HB (BG)/4(A)/2023-IFR1	Providing Landscape Development & Horticultural for MPP Elementary School at Malkapuram(V), Thulluru (M), Under CITIIS Challenge Project.	Rs.1.20 Lakhs
25/MAU61USI0HB (BG)/5(B)/2023-IFR1	Providing Health & Wellness furniture for the E Health Sub Center at Rayapudi (V), Thullur (M) Under CITIIS Challenge, Pilot Project.	Rs.12.30 Lakhs
22/MAU61USI0HB (BG)/5(A)/2023-IFR1	Providing Landscape Development & Horticultural for E-Health Centre at Rayapudi(V), Thulluru(M) Under CITIIS Challenge Project.	Rs.2.30 Lakhs

The bid can be downloaded on AP e-procurement portal from 12.04.2023 to 26.04.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid is 26.04.2023 up to 15.00 Hrs, Technical bid opening 26.04.2023 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- MD&CEO, ASSCCL,Vijayawada.

IDBI BANK | IDBI బ్యాంక్ లిమిటెడ్
గవర్నర్‌పేట బ్రాంచ్, డోర్ నెం.27-37-20, సాంభవ ఎన్‌క్లేవ్, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్: 0866-6670480/81/83

స్వాధీనతా ప్రకటన
అనుబంధం-IV, రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

... మరియు పార్కింగ్ ఏరియా 90 చ॥అ॥లతో గల యావత్తు ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: వరండా, ఉత్తరం : వరండా దక్షిణం : వరండా. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్ పడమర: దాసరి మోహనరావు మొ॥వారి ఆస్తి, ఉత్తరం : మెయిన్ రోడ్ దక్షిణం : కొండా రామస్వామి మొ॥వారి ఆస్తి.
దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు మరియు భూమికి అనుసంధానించబడిన అన్ని వస్తువులు లేదా భూమికి అనుసందానించబడిన దేనకైనా శాశ్వతముగా కట్టుబడి ఉంటాయి.

తేది : 06.04.2023
ప్రదేశం : విజయవాడ
సం/-అధీకృత అధికారి
IDBI బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాలగ్మెటెడ్)
సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: 24.12.2022 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు 1. జోసఫ్ కోటెడ్ స్టాండ్స్, 2. జోసఫ్ బాబు గంద్రాల, 3. వి.కవిదీపిక లను నోటీసులో పేర్కొనబడిన 23.12.2022 నాటికి మొత్తాలు రూ.61,67,576.25/- (అరవై ఒక లక్షా అరవై ఏడు వేల ఐదు వందల డెభై ఆరు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే)లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ...

తేది: 6 ఏప్రిల్ 2023
ప్రదేశం: విజయవాడ
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ & ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేటెడ్)

సంపాదకీయం

'వాకపల్లి' న్యాయం!

'జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్' (న్యాయం ఆలస్యం చేయటం న్యాయాన్ని నిరాకరించినట్లే) అన్న నానుడి విశాఖ ఏజెన్సీలోని వాకపల్లి అత్యాచార కేసుకు వర్తిస్తుంది. దర్యాప్తు అధికారుల వైఫల్యం మూలంగా నేరం రుజువు కాలేదని తీర్పు స్పష్టం చేసింది. బాధిత ఆదివాసీ మహిళలకు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించడం నేరం జరిగిందన్న విషయాన్ని నిర్ధారించినట్టే! గ్రేహౌండ్స్ పోలీసులపై కేసు కొట్టేసినప్పటికీ 11 మంది బాధిత మహిళలకు తగిన పరిహారం చెల్లించాలని తీర్పునివ్వడం బాధితుల వాంగ్మూలాలను కోర్టు నమ్మిందని స్పష్టమవుతోంది. ఇది బాధిత మహిళల నైతిక విజయం. కోర్టుకెక్కిన మహిళలకు తగు న్యాయం చేయలేకపోయినా వారికి అన్యాయం జరిగిందని మాత్రం న్యాయస్థానం సహా ప్రపంచం గుర్తించినట్టే. అసలు అత్యాచారమే జరగలేదని అన్ని స్థాయిల్లోని పోలీసు యంత్రాంగం, దర్యాప్తు అధికారులు, వారికి అండగా ప్రభుత్వ పెద్దలూ బుకాయించినా అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా మొక్కవోని పట్టుదలతో బాధిత మహిళలు పదహారేళ్లపాటు సుదీర్ఘ పోరాటం సాగించడం శ్లాఘనీయం. సాక్ష్యం చెప్పినవారిని, బాధితులకు మద్దతునిచ్చిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలను పోలీసులు అదిరించి బెదిరించినా వాటిని తిప్పికొట్టి అన్ని విధాలా మహిళలకు అండదండలిచ్చి అటు ప్రజా ఉద్యమాన్ని ఇటు న్యాయ పోరాటాన్ని సాగించిన వారందరూ అభినందనీయులు.

'వాకపల్లి' విషయంలో తొలినుండీ జాప్యం, నిర్లక్ష్యం, సాక్షులను బెదిరించడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం... ఇలా ఒకటేమిటి అన్ని విధాలా బాధిత మహిళలపట్ల పోలీసులు, ప్రభుత్వాధినేతలు కక్షపూరితంగా వ్యవహరించారు... కాదు కాదు నేరాన్ని కప్పిపెట్టడానికి శత విధాలా విఫలయత్నం చేశారు. నిందితులందరూ పోలీసులు కాగా కేసును పోలీసు అధికారులే దర్యాప్తు చేయడం సహజ న్యాయ సూత్రానికి సైతం విరుద్ధమైనది. వాకపల్లి మహిళలు 2007 ఆగస్టు 8న తమపై గ్రేహౌండ్స్ పోలీసులు అత్యాచారం చేశారని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన 12 రోజులకు ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు ఆందోళన ఫలితంగానే ఆగస్టు 20న సెక్షన్ 376 (గ్యాంగ్‌రేప్) ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ చట్టం కింద పాడేరు పోలీసుస్టేషన్లో కేసు నమోదయింది. దోషుల్ని శిక్షించాలని, బాధిత మహిళలను ఆదుకోవాలంటూ ప్రజా సంఘాలు, వామపక్షాలు, మహిళా, మానవ హక్కుల సంఘాల పోరాటాలే లేకపోతే అసలు కేసు విచారణ దశకే వచ్చేది కాదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా లకే రాజారావు, ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ బాధితులకు అండగా నిలిచారు. శాసనమండలిలో చర్చ లేవనెత్తి, వాకపల్లి విషయంలో ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టడంలో శర్మ కృతకృత్యులయారు. తుడిపేసిన సాక్ష్యాధారాలను వెలికితీయడం మొదలు బాధితుల తరఫున నికరంగా నిలిచి వాదించిన స్పెషల్ పి.పి సుంకర రాజేంద్రప్రసాద్, ఆయనకు సహకరించిన వసుధా నాగరాజ్ కృషి కొనియాడదగింది. తీవ్ర నేరాన్ని కప్పిపుచ్చి బుకాయించిన పోలీసులు, వారికి వత్తాసుగా నిలిచిన ప్రభుత్వానికీ వ్యతిరేకంగా వాకపల్లి మహిళలు వారికి అండదండలిచ్చి ఇటు ప్రజా క్షేత్రంలో అటు న్యాయస్థానాల్లో మరోవైపున కొంతైనా చట్టసభలో సాగించిన సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ తీర్పు అని చెప్పవచ్చు.

అత్యాచారానికి పాల్పడ్డ గ్రేహౌండ్స్ పోలీసులు కోర్టులో శిక్ష తప్పించుకున్నా సమాజం ముందు దోషులుగా మిగిలిపోయారు. వారు ఇప్పటికైనా పరివర్తన చెందాలి. అలాంటి విధులు నిర్వహించే పోలీసు, పారా మిలిటరీ దళాలకు చెందినవారు ఇటువంటి కీచక చర్యలకు ఎన్నడూ పాల్పడరాదు. దర్యాప్తు అధికార్లగా ఇలాంటి కేసుల్లో దర్యాప్తు ఎలా చేయరాదో అన్నదానికి ఆనందరావు, శివానందరెడ్డి ప్రతీకలుగా మిగిలారు. ఇకపై ఇలాంటి బాధ్యతల్లోకి వచ్చే వారెవరైనా ఈ ఉదంతం నుండి పాఠం నేర్వాలి. దోషులను బోనులో నిలబెట్టడానికి, బాధితులకు న్యాయం చేయడానికే దర్యాప్తు అని గుర్తెరగాలి. తీవ్రంగా నష్టపోయి, మానసిక సామాజిక క్షోభననుభవించిన బాధిత మహిళలకు ఈ తీర్పు కొంతైనా సాంత్వన కలిగించవచ్చు. ప్రజా ఉద్యమాలకు ఉద్యమకారులకు ఈ తీర్పు తప్పక ఊరటనిస్తుంది.

మహనీయుల మాట



వెలిగే దీపమే ఇతర దీపాలను వెలిగించునట్లు, నిరంతరం నేర్చుకొనేవారే ఇతరులకు జ్ఞానాన్ని పంచగలరు.
- రవీంద్రనాథ్ టాగూర్, విశ్వకవి.

రబ్బరు తోటల రైతుల ఘోష

ప్రభాత్ పట్నాయక్

రబ్బరు ధరలు కరోనా కాలంలో పడిపోయాయి. ఆ తర్వాత మళ్ళీ కొంతమేరకు పెరిగినా ప్రస్తుతం మళ్ళీ పడిపోయాయి. కేరళ రాష్ట్రంలో రబ్బరు సాగు ఎక్కువ. దేశంలోని మొత్తం రబ్బరు పంటలో 80 శాతం ఒక్క కేరళలోనే సాగు చేస్తారు. ఆ రైతులంతా ఇప్పుడు దారుణంగా దెబ్బ తిన్నారు. కేంద్ర ప్రభుత్వం రబ్బరు రైతులను ఆదుకోడానికి ఏ మాత్రం తటపటాయింపూ లేకుండా తిరస్కరించింది. ఆ విధంగా తిరస్కరించడానికి మోడీ ప్రభుత్వం చూపిస్తున్న సాకులు ఏ మాత్రమూ సహేతుకంగా లేవు.

సిపిఐ(ఎం)కు చెందిన పార్లమెంటు సభ్యులు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం రబ్బరు రైతులను ఆదుకోడానికి జోక్యం చేసుకోవాలని, రబ్బరుకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరారు. కాని మంత్రిగారు ఆ డిమాండును పూర్తిగా తోసిపుచ్చారు. వాణిజ్య పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వ విధానం కానేకాదన్నారు. దేశంలో విస్తృత ప్రాంతంలో ఎక్కువగా పండించే ప్రధాన పంటలకు, ఎక్కువమంది ప్రజానీకం వినియోగించే పంటలకు, ఎక్కువ కాలం పాటు నిల్వ ఉండే పంటలకు, ముఖ్యంగా ఆహార భద్రతకు అవసరమైన పంటలకు మాత్రమే కనీస మద్దతు ధర ప్రకటించడం ప్రభుత్వ విధానం అని పియూష్ గోయెల్ వివరించారు. వాణిజ్య పంటలు ఈ ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వాటికి కనస మద్దతు ధర నిర్ణయించడం కుదరదని ఆయన చెప్పారు.

ఇది రోత పుట్టించే వాదన. అసలు కనీస మద్దతు ధర అనేది ఎందుకు ప్రవేశ పెట్టవలసి వచ్చిందో బహుశా మంత్రి గారికి తెలియదనుకుంటాను. ఒకానొక సరుకు ధర ఎక్కువకాలం పాటు స్థిరంగా కొనసాగుతూ వుంటే దానికి కనీస మద్దతు ధర అవసరం ఉండదు. ఒకానొక పంట ధర అస్థిరంగా కిందకు, పైకి మారిపోతూ వుంటే, దాని ధర పడిపోయిన పుడు ఆ పంటను పండించిన ఉత్పత్తిదారులకు (రైతులకు) దుర్భర పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిని నివారించడానికే కనీస మద్దతు ధర నిర్ణయించే విధానం వచ్చింది. అంతే తప్ప ఆ పంట ఎంత ఎక్కువ భూ భాగంలో పండిస్తారన్న ప్రమాణం కాని, ఇంకొక ప్రమాణం కాని కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ప్రాతిపదిక కానేకావు. పంటల ధరల ఎగుడు, దిగుడుల నుండి రైతులను రక్షించడానికి మాత్రమే మద్దతు ధర నిర్ణయించడం అవసరమైంది. వాస్తవానికి ఆహార పంటలకన్నా, వాణిజ్య పంటల ధరలే ఎక్కువగా ఎగుడు దిగుడులకు లోనవుతూ వుంటాయి.

దీని వెనుక కారణం ఇది: ఏదైనా పంట పండిన వెంటనే, ఎక్కువ మొత్తంలో మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వం గనుక కనీస మద్దతు ధర రూపంలో ఆదుకోకపోతే, ఆసమయంలో దాని ధర పడిపోతూ వుంటుంది. దానిని కొని ఎక్కువ మొత్తంలో నిల్వ చేసుకునే హోల్‌సేల్ వ్యాపారులు ఎంత తక్కువ ధరకు దానిని కొనగలిగితే అంత తక్కువకే కొనడానికి మొగ్గు చూపుతారు. రాబోయే కాలంలో ఆ సరుకు ఏ రేటుకు అమ్ముడు పోగలదో అంత ఖచ్చితంగా చెప్పలేనప్పుడు దానిని ఇప్పుడు వీలైనంత తక్కువ రేటుకే కొనడానికి వాళ్ళు సిద్ధపడతారు. అదే భవిష్యత్తులో ఆ సరుకు ధరలో అంత ఎక్కువ హెచ్చుతగ్గులు ఉండబోవు అని అంచనా ఉన్నప్పుడు ఆ సరుకును ఎక్కువ మొత్తంలో కొని నిల్వ ఉంచుకోడానికి సిద్ధపడతారు. అందువలన ఆ సరుకు ప్రస్తుత ధర పడిపోకుండా నిలదొక్కుకుంటుంది.

ఎక్కువ మంది ప్రజానీకం తరచూ వినియోగించే ఆహార ధాన్యాల వంటి సరుకుల ధరలు మరీ అంత హెచ్చుతగ్గులకు గురికావు. ఎందుకంటే ఆహారధాన్యాల ధరలు మరీ ఎక్కువగా పెరిగిపోతే దాని పర్యవసానాలను ఏ సమాజమూ భరించలేదు. అత్యంత దుర్మార్గమైన వలసపాలన కాలంలో మాత్రమే ఆహార ధాన్యాల ధరలు విపరీతమైన ఎగుడుదిగుడులకు గురయ్యాయి. అందుచేత కనీస మద్దతు ధర ఉన్నా, లేకున్నా ఆహార ధాన్యాల ధరల్లో ఎగుడు దిగుడులు కొంతమేరకు పరిమితంగానే ఉంటాయి. కాని వాణిజ్య పంటల విషయంలో అలా కాదు. ఎగుమతుల కోసం పండించే పంటలు, లేదా దేశీయంగా అంత అవశ్యం కాని సరుకుల తయారీకి ముడిసరుకుగా వినియోగించే పంటలు ధరల విషయంలో అంత స్థిరంగా ఉండవు. ఎక్కువ ఎగుడు దిగుడులకు లోనవుతూ వుంటాయి.

> **ఆహార భద్రత కల్పించడం అంటే అవసరాలకు తగినంత మోతాదులో వాటిని అందుబాటులో ఉంచడం, వాటి ధరలను స్థిరంగా ఉంచడం మాత్రమే కాదు. వాటి డిమాండును కూడా భద్రంగా ఉంచాలి. అంటే ప్రజానీకపు కొనుగోలుశక్తిని తగినంత మోతాదులో ఉండేలా చూసుకోవాలి.**

> **మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల డిమాండ్లకు అనుగుణంగా వ్యవసాయ రంగ రూపు రేఖల్ని మార్చేయాలని చూస్తోంది. కార్పొరేట్లకు రైతులకు నేరుగా సంబంధం నెలకొల్పితే అప్పుడు స్వదేశీ, విదేశీ కార్పొరేట్ రాబందుల ముందు రైతులు దాసోహం అనక తప్పని పరిస్థితి వస్తుంది.**

ఈ వాస్తవం రబ్బరు ధరలను పరిశీలిస్తే బాగా కనిపిస్తుంది. 2014లో ఒక కిలో ముడి రబ్బరు ధర రూ.245 నుండి రూ.77 కి పడిపోయింది. అంటే దాదాపు 70 శాతం పడిపోయింది. ఇది రబ్బరు రైతుల పాలిట అశనిపాతంగా పరిణమించింది. ఈ మధ్య కాలంలో చూసినా ఇదే ధోరణి కనిపిస్తోంది. నవంబరు 2021లో కిలో ముడి రబ్బరు రూ.200 ఉంటే అది ఇప్పుడు రూ.120కి పడిపోయింది. అంటే దాదాపు 40 శాతం. ఇటువంటి విపరీతమైన పతనం నుంచి రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, కనీస మద్దతు ధర ప్రకటించడం అవసరం. అప్పుడే ధరల హెచ్చు తగ్గులను కొంతమేరకు అదుపు చేయడం సాధ్యపడుతుంది.

నయా ఉదారవాద విధానాలను మన దేశంలో అమలు చేయడం మొదలు పెట్టక మునుపు, అంటే ప్రభుత్వ జోక్యం, నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచిన కాలంలో, వాణిజ్య పంటలకు వివిధ బోర్డులు ఉండేవి. అవి ఆ వాణిజ్య పంటలను నిర్ణీత కనీస ధరలకు కొనుగోలు చేసేవి. ధరలు పతనం అయ్యే పరిస్థితులు ఏర్పడితే బలంగా జోక్యం చేసుకునేవి. కాని, నయా ఉదారవాద విధానాలు మొదలయ్యాక, ఈ బోర్డులు ఉనికిలో కొనసాగుతున్నప్పటికీ, వాణిజ్య పంటలను కొనుగోలు చేయడం, వాటిని అమ్మడం వంటి కార్యకలాపాలను నిలిపివేశాయి. అంటే అవి మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం మానేశాయి.

> **మన దేశీయ వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి సిద్ధమైపోయిన కేంద్ర ప్రభుత్వ విధానానికి భిన్నంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక వనరుల పరిమితులు ఎన్ని ఉన్నా, రబ్బరు రైతులకు అండగా నిలబడుతోంది.**

పియూష్ గోయెల్ ఇంకొక విషయాన్ని కూడా చెప్పారు. ఆహార భద్రత కోసం ఆహార ధాన్యాల ధరలను స్థిరంగా ఉంచ డం అవసరం అని, అటువంటి స్థిరత్వాన్ని వాణిజ్య పంటల విషయంలో కల్పించనవసరం లేదని అభిప్రాయ పడ్డారు. ఇది అర్థం లేని వాదన. ఆహార ధాన్యాలకు కనీస మద్దతు ధర కల్పించడం అవసరం అన్న విషయంలో రెండో అభిప్రాయం లేనే లేదు. కాని అదే విధమైన మద్దతు ధర వాణిజ్య పంటల విషయంలో కూడా అవసరం. అప్పుడే డిమాండ్‌ను పెంచ గలుగుతాం. రబ్బరు పంటకు కనీస మద్దతు ధర లేకపోతే ఆ పంట రేట్లు మార్కెట్‌లో కుప్పకూలి పోతే, అప్పుడు రబ్బరు రైతుల ఆర్థిక స్థితి ఛిన్నాభిన్నమైపోతుంది. అప్పుడు వాళ్ళు తమకు అవసరమైన వస్తువులను మార్కెట్‌లో కొనుగోలు చేయలేరు. ఆహారధాన్యాల ధరలను స్థిరంగా ఉంచినా, రబ్బరు రైతులు వాటిని కొనగలిగే స్థితిలో ఉండరు.

ఒకవేళ రబ్బరు ధరలు పడిపోయినప్పుడు కూడా ఆ రైతులు ఆహారధాన్యాలను ఇంతకు ముందులాగే కొనుగోలు చేయడం కొనసాగించగలిగారు అని మాటవరసకి అనుకుందాం. అప్పుడు వాళ్ళు వేరే ఇతర సరుకులను అంతకు ముందు కొనుగోలు చేసిన స్థాయిలో కొనలేరు. అప్పుడు ఆ ఇతర సరుకులను ఉత్పత్తి చేసేవారి కొనుగోలుశక్తి పడిపోతుంది. అప్పుడు వాళ్ళు ఆహారధాన్యాలను అంతకు ముందరి స్థాయిలో కొనుగోలు చేయలేరు.

ఆహార భద్రత కల్పించడం అంటే అవసరాలకు తగినంత మోతాదులో వాటిని అందుబాటులో ఉంచడం, వాటి ధరలను స్థిరంగా ఉంచడం మాత్రమే కాదు. వాటి డిమాండును కూడా భద్రంగా ఉంచాలి. అంటే ప్రజానీకపు కొనుగోలుశక్తిని తగినంత మోతాదులో ఉండేలా చూసుకోవాలి. కేవలం తగినంత పరిమాణంలో ఆహారధాన్యాలను పండించేలా చూడడం ఒక్కటే ఆహారభద్రతకు సరిపోతుంది అనుకోవడం పొరపాటు. ఆహారధాన్యాల సరఫరా సక్రమంగా ఉండడంతోబాటు వాటి పంపిణీ సక్రమంగా జరిగేలా డిమాండ్‌ను సైతం సక్రమంగా ఉంచుకోవడం కూడా ఆహార భద్రతలో భాగమే.

మరి కేంద్ర ప్రభుత్వంలో కేబినెట్ స్థాయిలో ఉన్న ఒక వ్యక్తి ఇటువంటి అర్థం లేని వాదనలను ఎందుకు చేస్తున్నట్టు? కొద్ది కాలం క్రితం ఇదే ప్రభుత్వం అసలు కనీస మద్దతు ధరల విధానమే అనవసరం అని చెప్తూ దుర్మార్గమైన నల్ల చట్టాలను తెచ్చింది. అప్పుడు ఆహారధాన్యాలకు కూడా కనీస మద్దతు ధర అవసరం లేదు అన్న ప్రభుత్వం ఇప్పుడు వాణిజ్య పంటలకు అవసరం లేదంటున్నది. రైతులు పట్టుదలగా పోరాడడంతో దిగివచ్చి ఆ నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంది.

కార్పొరేట్-హిందుత్వ శక్తుల కలయిక మీద ఆధారపడి నడుస్తున్న ఈ ప్రభుత్వం వ్యవసాయంలో ఎలాగైనా కార్పొరేట్ల ప్రవేశానికి తలుపులు తెరవాలన్న ప్రయత్నంలో ఉంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల డిమాండ్లకు అనుగుణంగా వ్యవసాయ రంగ రూపు రేఖల్ని మార్చేయాలని చూస్తోంది. కార్పొరేట్లకు రైతులకు నేరుగా సంబంధం నెలకొల్పితే అప్పుడు స్వదేశీ, విదేశీ కార్పొరేట్ రాబందుల ముందు రైతులు దాసోహం అనక తప్పని పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఈ ప్రభుత్వం లక్ష్యం ఇదే. పైకి దేశం గురించి , దేశ ప్రయోజనాల గురించి ఎన్ని కబుర్లు చెప్తున్నా, వాస్తవానికి అమలు చేస్తున్నది మాత్రం ఈ నయా ఉదారవాద ఎజెండానే. వ్యవసాయం విషయంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏం కోరుతోందో దానినే మోడీ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటున్నది.

వ్యవసాయానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చే విధంగా జోక్యం చేసుకోవడం అంటే ప్రపంచ వాణిజ్య సంస్థ దృష్టిలో అది మార్కెట్‌లో అనుచిత జోక్యం చేసుకోవడం అవుతుంది. అదే రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తే మాత్రం అది అనుచిత జోక్యం అనిపించుకోదు. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు వందల కోట్ల డాలర్లు తమతమ రైతులకు నేరుగా నగదు రూపంలో అందిస్తుంటాయి. అందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ ఏ అభ్యంతరమూ చెప్పదు. అదే కనీస మద్దతు ధర కల్పించే రూపంలో జోక్యం చేసుకుంటే మాత్రం అది మార్కెట్ లో ధరలను ప్రభావితం చేస్తుంది అన్న వాదనతో దానిని వ్యతిరేకిస్తుంది. మార్కెట్ పూర్తిగా పోటీ మార్కెట్ గానే ఉండాలని అంటుంది. ఐతే వాస్తవంలో ఆ మార్కెట్ పూర్తిగా అగ్రి-బిజినెస్ కార్పొరేట్ల గుత్తాధిపత్యంలో నడుస్తుంది. కనీస మద్దతు ధర అనగానే, వాళ్ళకి అదొక ఆటంకంగా, అనుచిత జోక్యంగా అనిపిస్తుంది. ఎంత తక్కువ రేటుకు వీలైతే అంత తక్కువకే రైతులను దోచుకోవాలనుకునేవాళ్ళకి కనీస మద్దతు ధర అనే పద్ధతి ఆటంకంగానే అనిపిస్తుందిమరి.

అటువంటి శక్తులకి దాసోహం అంటూ మన దేశీయ వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి సిద్ధమైపోయిన కేంద్ర ప్రభుత్వ విధానానికి భిన్నంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక వనరుల పరిమితులు ఎన్ని ఉన్నా, రబ్బరు రైతులకు అండగా నిలబడుతోంది. 2014లో రబ్బరు ధరల స్థిరీకరణ నిధిని నెలకొల్పింది. గతేడాది బడ్జెట్‌లో అందుకోసం కేటాయింపులను రూ.600 కోట్లకు పెంచింది. కిలో రబ్బరుకు కనీస ధర రూ.170గా నిర్ణయించింది. అంతకన్నా తక్కువ ధరకు రబ్బరును అమ్ముకోవలసి వస్తే ఆ తేడాను రాష్ట్ర ప్రభుత్వం రైతుకు భర్తీ చేస్తోంది.

(స్వేచ్ఛానుసరణ) ★

కవిత్వం

వేకువ పిట్ట

నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.

నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ళ కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.

గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.

బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.

విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.

అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.

యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

- గాదిరాజు రంగరాజు
సెల్ : 8790122275

నివాళి

డా॥ మొగిలి దేవ ప్రసాద్

గొప్ప సంస్కర్త ఫూలే

'**దే**శం అనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాల వంటివారు' అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే. కులం పేరుతో తరతరాలుగా, అన్ని రకాలుగా అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిరావ్ గోవిందరావు పూలే.

సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడుగా, సంఘ సేవకుడిగా పూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా...కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడాడు.

పూణే లోని జంబూర్గాలో 1827 ఏప్రిల్ 11న పూలే జన్మించాడు. 13వ ఏటనే సావిత్రిబాయితో ఆయనకు వివాహం జరిగింది. 1841-47 మధ్య ఉన్నత విద్యనభ్యసించిన పూలే తన భార్యకి ముందుగా విద్య నేర్పాడు. తరతరాలుగా చదువులు నిరాకరించబడ్డ శూద్ర, అతిశూద్ర మహిళలకు సావిత్రిబాయి ద్వారా పాఠశాలలు స్థాపించాడు. శ్రమ జీవుల కోసం 1855 లోనే రాత్రిబడులు స్థాపించి నిరక్షరాస్యతను పారదోలే దార్శనికుడయ్యాడు. అంటరాని వాళ్ళకు తన ఇంట్లోనే నీళ్ళ బావి నిర్మించి ఔదార్యం చూపాడు. వెలివేయబడ్డ బ్రాహ్మణ స్త్రీలకు, పిల్లలకు ఆశ్రయమిచ్చాడు. అంతే కాదు! అక్రమ సంతానంగా ముద్ర వేయబడ్డ బిడ్డను దత్తత తీసుకున్నాడు. పురోహితుల దోపిడీని వ్యతిరేకించినప్పటికీ అనేక మంది బ్రాహ్మణ వితంతువులకు పూలే ఆశ్రయం కల్పించాడు.

1873 సెప్టెంబర్ 24న 'సత్యశోధక్ సమాజ్' స్థాపించి ఎన్నో సేవలను అందించి మహాత్మునిగా ఘనతకెక్కాడు. ప్రతి కులానికి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పూలే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి

సూచించాడు. సామాజిక అసమానతలకు, విద్యా-ఉద్యోగ అవకాశాలు లోపించిన వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఆనాడే పోరాడి ముందు చూపు ప్రదర్శించాడు.

పూలే బి.సి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు. కుల విధానంలో బ్రాహ్మణవాదాన్ని విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వకపోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకించాల్సిందిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. 1948 ఆగస్ట్‌లో బ్రాహ్మణ సమాజం తీవ్రంగా వ్యతిరేకించినా చివరికి తన తండ్రి ఇంటి నుండి వెళ్లగొట్టినా... మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, బాలికల బతుకుల్లో వెలుగులు చూడాలనే దార్శనికత, ఉన్నత ఆశయంతో, తన భార్య సావిత్రి బాయినే తొలి మహిళా ఉపాధ్యాయనిగా చేసి ఎంతో ధైర్యంగా బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించారు. అస్పృశ్యులను కూడా అక్కున చేర్చుకుని చదువు బోధించారు. పూలే ఆనాడు తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా బాలికల కోసం పాఠశాల ప్రారంభించబట్టే మహిళలు విద్య నేర్చుకుని ముందడుగు వేయగలిగే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. మహిళా సాధికారతకు బీజం వేసిన మహనీయులు మహాత్మా పూలే, సావిత్రి బాయి దంపతులని నేటి సమాజం స్మరించుకోవాలి.

పురోహిత వర్గ దోపిడీకి, రైతుల బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ప్రజల్ని చైతన్యవంతులను చేయడానికి సరళమైన భాషలో రచనలు చేశాడు. నాటకాలు రాసి ప్రదర్శింపజేశాడు. బాట్‌జీ (బ్రాహ్మణులు), సేట్ జీ (వ్యాపారస్తులు) వ్యవస్థల దోపిడీని నిష్కర్షగా చీల్చి చెండాడాడు. పీష్వాల నిరంకుశ పాలన, పురోహిత వర్గాల దోపిడీపై జరిపిన నిరంతర పోరాటం ఆయనను డాక్టర్ అంబేద్కర్‌కు సైతం గురుతుల్యుడిని చేసింది. సామాజిక విప్లవకారునిగా మలిచింది.

ఏ రోజునైతే మనిషి బానిసగా మారతాడో, ఆ రోజునే అతని సద్గుణాల్లో సగభాగం నశిస్తాయన్న...గ్రీకు మహాకవి హోమరు మాటల స్ఫూర్తితో శూద్ర, అతి శూద్ర జాతుల విముక్తి కోసం పూలే జీవితాంతం దృఢంగా పోరాడాడు.

'శూద్రులు' (అల్పులు), 'మహరి' (గొప్ప శత్రువు), 'అంత్యజ', 'చండాల' లాంటి అవమానకరమైన పేర్లతో ఈ దేశపు కష్టజీవులకు ఆర్యులు తగిలించిన పేర్లను ఆయన తీవ్రంగా ఖండించాడు. 'భూసురులు', 'ఆర్యులు'గా తమను తాము స్తుతించుకున్న బ్రాహ్మణీయుల దోపిడీని అడుగడుగునా చెండాడాడు. దేవదానవుల యుద్ధాల గురించిన అనేకమైన కట్టుకథలతో పురాణాలు నిండి ఉన్నాయని పూలే విమర్శించాడు.

కుల వ్యవస్థ అనేది శ్రమజీవుల విభజన, హెచ్చుతగ్గుల నిచ్చెన మెట్ల వ్యవస్థ అని 1873 లోనే పూలే విశ్లేషించాడు. ఈ కుల వ్యవస్థ నుంచి శూద్రులు, అంటరాని కులాల వారిని విముక్తం చేయడానికి 1873 సెప్టెంబర్ 24న పూలే ప్రారంభించిన సత్యశోధక ఉద్యమం ఇంకా పరిపూర్తి కాలేదు. అది ప్రవచించిన మానవీయ సుఖశాంతులు, ఐక్యత, సమానత సాధించే లక్ష్యాల కోసం పోరాడవలసి వుంది. బొంబాయి మిల్లు కార్మికుల సంఘం స్థాపించేలా ఆనాడే మహాత్మా పూలే, నారాయణ లోఖండేకి మార్గదర్శనం చేశారు. ఈ విధంగా పూలే తన కాలంలో ఒక సామాజిక విప్లవకారుడిగా ముందుకు వచ్చాడు.

సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే సందేశాన్ని అందించిన పూలే తన గురువని డా॥బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆయనకు సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవ కానుక పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన పూలే...దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ...1890 నవంబరు 28న కన్నుమూశాడు. కుల వివక్షను ఎదిరించి బడుగు వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయునిగా పూలే పేరు చరిత్రలో నిలిచిపోతుంది.

/ వ్యాసకర్త సెల్ : 7780103155 /

జనవాక్యం

రైతుకిచ్చిన మాట తప్పట తగునా ....

అన్ని రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా ఆమోదించిన తర్వాతనే రాష్ట్ర రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములు ప్రభుత్వానికి దఖలు పరిచారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైసిపి...ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, తాము అధికారంలోకి వస్తే అమరావతితో పాటు గుంటూరు, విజయవాడలను మరింత అభివృద్ధి చేస్తామని నమ్మబలికారు. అధికారంలోకి వచ్చాక, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఆధార రహిత ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చటం తగదు. ఇప్పుడు వారి భూములను గత ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికకు విరుద్ధంగా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దుర్బుద్ధి నిర్ణయాలు చేయడం చట్ట విరుద్ధం, అనైతికం. ఇప్పుడు న్యాయం కోసం రైతులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. నమ్మి భూములు ఇచ్చిన రైతులను ఇలా మోసం చేయడం, కోర్టుల చుట్టూ తిప్పడం పాలకులకు తగదు. ఒక్క అమరావతి రైతులే కాదు, రాష్ట్ర ప్రజలు అందరూ ప్రభుత్వ ఒంటెత్తు పోకడలను నిరసిస్తున్నారు.

- గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

సునీత్ చోప్రా బహుముఖ ప్రజ్ఞాశాలి

● సంతాప సభలో వక్తలు

సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
సునీత్ చోప్రాను ఉద్యమ సహచరులు, స్నేహితులు గుర్తు చేసుకున్నారు. ఆది ఒక అరుదైన విప్లవకారుడి జీవిత చరిత్ర అని వక్తలు కొనియాడారు. సోమవారం నాడు ఎఐఎడబ్ల్యుయు కేంద్ర కార్యాలయంలో సునీత్ చోప్రా సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. విప్లవకారుడిగా జీవితం గడిపిన సునీత్‌కు, ఇతరుల సామర్థ్యాలను వెలికితీసే అపురూపమైన సామర్థ్యం ఉందన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్నిటికంటే మంచి మనిషి అని ఏచూరి పేర్కొన్నారు. కళలు, సంస్కృతి రంగాల్లో ఉన్నత వర్గాలతోపాటు, గ్రామీణ వ్యవసాయ కార్మికులతో సమానంగా జీవించిన సునీత్‌ను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ గుర్తు చేసుకున్నారు. లండన్‌లో సునీత్ విద్యార్థి జీవితంతో సహా ఆయన విద్యార్థి ఉద్యమాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ గుర్తు చేసుకున్నారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ.. ప్రజల మధ్య జీవించిన సునీత్, సంఘం పనిలో ఉండగానే మెట్రో స్టేషన్‌లో కుప్పకూలి మరణించారని తెలిపారు. సంఘంలో సునీత్ పనితీరును వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ గుర్తు చేసుకున్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) జాతీయ అధ్యక్షులు ఎ విజయరాఘవన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది జనవరిలో కేరళలో ఉన్న సునీత్, ఇఎంఎస్ స్వగ్రామం ఏలంకులో సిపిఎం ఇంటిలో జరిగిన కార్యక్రమంలో భాగంగా 21 ఆర్టిస్టులను సందర్శించారని గుర్తు చేశారు. ఆ రోజు ఆయన ఏలంకులో నాటిన సపోటా నారు మూడు నెలలకే కాయలు కాస్తోందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సునీత్ తనదైన ముద్ర వేయగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శి విక్రమ్‌సింగ్, జెఎన్‌యు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్, కళాకారులు, క్యూబా, ఉత్తర కొరియా ప్రతినిధులు, ఎఐకెఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజూ కృష్ణన్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షులు విపి సాను తదితరులు నివాళులర్పించారు.

జ్ఞానవాపి మసీదు కేసులో 14న సుప్రీం విచారణ

● 'వాజూ'కు అనుమతి కోరిన మసీదు కమిటీ

న్యూఢిల్లీ : రంజాన్ మాసంలో వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయంలో 'వాజూ' చేసుకోవడానికి అనుమతినివ్వాల్సిందిగా అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ చేసిన పిటిషన్‌పై ఈ నెల 14న విచారించడానికి సుప్రీం సోమవారం అంగీకరించింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు శివలింగం నమూనాలో ఉందంటూ కొందరు చెబుతున్న ప్రాంతాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా గతేడాది నవంబరు 11న సుప్రీం కోరింది. ఈ అంశంపై త్వరగా విచారణ చేపట్టాల్సిందిగా మసీదు కమిటీ తరపు సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మది కోర్టును కోరారు. దీనిపై ఈ నెల 14న విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి వారణాసి కోర్టులో దాఖలైన అన్ని పిటిషన్లను కలిపి విచారించాలని కోరుతూ కొందరు హిందువులు చేసిన విజ్ఞప్తిపై ఈ నెల 21న విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
భారత సర్కార్ కా ఉపక్రమ A Government of India Undertaking
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్: 3వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095.టెలి: 040-24683310, ఇ-మెయిల్: bm1204@unionbankofindia.com

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ చార్జ్‌చేయబడినది, దానిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిచేత **నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనంచేసుకోబడినది,** దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు & హామీదారుల నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు ఇందు దిగువ పేర్కొన్నట్లుగా బకాయిలను రికవరీచేయుట కొరకు, దిగువ పేర్కొన్న తేదీన **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు డిపాజిట్ మరియు బిడ్ పత్రాలు కూడా ఇందు దిగువ పేర్కొనుట జరిగింది.

ఇ-వేలం తేది& సమయం: 26.04.2023 & మ॥ 01.00గం.ల నుండి సా॥ 05.00గం.ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

టు: రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/ హామీదారులు: మెసర్స్ ట్రాన్స్‌స్టాయ్ (ఇండియా) లిమిటెడ్, ప్లాట్ నం.201, 202ఎ& 202బి, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్, హైదరాబాద్-500081. **మెసర్స్ ట్రాన్స్‌స్టాయ్ (ఇండియా) లిమిటెడ్ యొక్క లిక్విడేటర్,** డా॥ గోవిందరాజులు, వెంకట నరసింహా రావు, కేరాఫ్ ఈవై రెస్ట్రక్టరింగ్ ఎల్ఎల్‌పి, ది స్కైవీవ్ 10, 18వ అంతస్తు, "జోన్ ఎ", సర్వే నం.83/1, రాయిదుర్గం, హైదరాబాద్-500032, ఇండియా. ఇ-మెయిల్:. **liquidator.til@in.ey.com రాయపాటి రంగారావు (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టబద్ధ వారసులు), తండ్రి రాయపాటి సాంబశివ రావు,** సర్వే నం.301, 302 & 303, టిఎస్ నం.1, బ్లాక్ నం.1, వార్డు నం.2, కొత్త వార్డు నం.3, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు-522006, **శ్రీమతి సిహెచ్. వాణి, భర్త సిహెచ్. శ్రీధర్,** 8-2-684/2, ఫ్లాట్ నం.106, రాక్ లెవల్ అపార్టుమెంట్స్, గుల్‌మోహర్ అవెన్యూ, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500033. **శ్రీ యలమంచిలి విజయ్ (యలమంచిలి జగన్‌మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసులు), తండ్రి శ్రీ జగన్‌మోహన్ రావు యలమంచిలి (కీ॥శే॥)** డోర్ నం.6-4-101, 4/2-3వ లైన్, అరుండెల్‌పేట్, గుంటూరు-522006. **శ్రీ యలమంచిలి సంజయ్ (యలమంచిలి జగన్‌మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసులు), తండ్రి శ్రీ జగన్‌మోహన్ రావు యలమంచిలి (కీ॥శే॥)** డోర్ నం.6-4-101, 4/2-3వ లైన్, అరుండెల్‌పేట్, గుంటూరు-522006. **శ్రీ చెరుకూరి శ్రీధర్,** 8-2-684/2, ఫ్లాట్ నం.106, రాక్ లెవల్ అపార్టుమెంట్స్, గుల్‌మోహర్ అవెన్యూ, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500033. **శ్రీ రాయపాటి జగదీష్, తండ్రి రాయపాటి గోపాల కృష్ణ,** కెఎల్‌పి స్కూల్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు-522006. **శ్రీ రాయపాటి జీవన్, తండ్రి రాయపాటి గోపాల కృష్ణ,** 4-20-14/1, కెఎల్‌పి స్కూల్ రోడ్, రింగ్ రోడ్, సిద్ధార్థ నగర్, పట్టాభిపురం, గుంటూరు-522006. **శ్రీమతి దేవిక రాణీ (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టబద్ధ వారసులు), తండ్రి రాయపాటి సాంబశివ రావు,** 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. **శ్రీ నారయ్య చౌదరి, తండ్రి కీ॥శే॥ వీరయ్య చౌదరి,** 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. **శ్రీ యలమంచిలి అజయ్ (యెలమంచిలి జగన్ మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసులు), తండ్రి శ్రీ జగన్‌మోహన్ రావు యలమంచిలి (కీ॥శే॥),** డోర్ నం.6-4-101, 4/2-3వ లైన్, అరుండెల్ పేట్, గుంటూరు-522006.

డియర్ సర్/మేడం,

విషయం: ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 క్రింద హామీచూపిన స్థిరాస్తు అమ్మకం కొరకు 15 రోజుల నోటీసు.

1. సదరు ఆస్తి-1 & ఆస్తి-2కు సంబంధించి **తేదీ: 01.01.2016 నాటి డిమాండ్ నోటీసు** మరియు ఆస్తి-3కు సంబంధించి **తేదీ: 02.12.2019** కారణంగా సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 3వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095** ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నిర్ణీత కాలంలోగా బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది. మీరు నిర్ణీత కాలంలోగా సదరు నోటీసుతో స్పందించుటలో విఫలం చెందినందున, అధీకృత అధికారి, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద హామీచూపిన స్థిరాస్తులన **స్వాధీనంచేసుకున్నారు.** ఆస్తి-1 & ఆస్తి-2కు సంబంధించి **తేదీ: 08.09.2017న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు** మరియు ఆస్తి-3కు సంబంధించి **తేదీ: 17.03.2020న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు,** ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002కు అనుబంధం-4 ప్రకారం, అధీకృత అధికారిచే మీకు అందజేయడం జరిగింది మరియు దానిని సెక్యూర్డ్ క్రెడిటర్ తో తాకట్టుపెట్టబడిన ఆస్తుల గోడలపై అతికించుట కూడా జరిగింది, అంతేకాక, దానిని దినపత్రికల్లో కూడా ప్రచురించుట జరిగింది. మీకు డిమాండ్ నోటీసుల ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద అందుబాటులోగల సమయంలోగా ఆస్తిని విడిపించుకొనుటకు మీకు అధికారాలు ఉంటాయని తెలియజేస్తూ దయచేసి గమనించగలరు.

2. ఆ విధంగా బకాయి మొత్తాలను సెక్యూర్డ్ క్రెడిటర్‌కు క్లియర్ చేయుటలో మీరు విఫలం చెందినందున, అధీకృత అధికారిచేత స్థిరాస్తులను స్వాధీనంచేసుకొనుట జరిగింది, వాటిని **www.mstcecommerce.com.** పై ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రజల నుండి బిడ్లు ఆహ్వానించుట ద్వారా **26.04.2023న 13:00గం.ల నుండి 17:00గం.ల వరకు బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా విక్రయించబడుతాయి.

3. పై ప్రతిపాదించినట్లుగా అమ్మకంలో స్థిరాస్తులను కొనుగోలుచేయుటలో ఆసక్తిగల పార్టీలతోపాటు మీరు కూడా పాల్గొవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది.

4. మీరు చూసుకొనుటకుగాను అమ్మకపు నియమాల కాపీని జతపరుచుట జరిగింది. జతపరిచిన అమ్మకం యొక్క నియమాలతోపాటు పేర్కొన్న తేదీ& సమయంన ఇ-వేలం విధానం ద్వారా వేలం నిర్వహించబడునని దయచేసి గమనించగలరు.

షెడ్యూలు ఆస్తి:

1. హోటల్ గీతా రెసిడెన్సీ దగ్గర& అరుండల్‌పేట్ మున్సిపల్ పార్కు, 4వ లైన్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆం.ప్ర.వద్దగల రెవెన్యూ వార్డు నం.17, పాత వార్డు నం: 03, కొత్త వార్డు నం.05, వార్డు నం:06, బ్లాక్ నం: 09, పాత డోర్ నం.లు: 6-4-101, 6-4-101/ఎ, కొత్త డోర్ నం.: 31-4-340, 4/2-3, అసెస్మెంట్ నం: 1021044812, గుంటూరు యొక్క టి.ఎస్.నం: 532 వద్దగల 1042చ.గ.లు విస్తీర్ణంలో 3 కమర్షియల్/ ఇండస్ట్రియల్ వినియోగ భవనాలతో సైటు మొత్తం.

రిజర్వు ధర: రూ.12,08,00,000/-; ధరావత్తు: రూ.1,20,80,000/-; బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.15,00,000/-

2) శ్రీ గణేష్ రైస్ టెక్ దగ్గర, కెనాల్ రోడ్డు, బిక్కవోలు, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర. వద్ద ఆర్.ఎస్.నం. 224/2, 224/3, 223/4, 223/1, 223/1, 224/1బి, 224/1, 224/1బి, 224/1, 224/3, 225/3, 226/1, 226/1బి, 227/3, 226/బి, 227/2బి, 227/4బి, 221/2బి, 224/2, 224/3, 227/3బి, 223/1, 227/3బి, 225/2, 223/1 వద్ద 13 ఎకరాల 82 సెంట్ల విస్తీర్ణపు కమర్షియల్ ల్యాండ్. **సరిహద్దులు: ఉత్తరం వైపు:** రైల్వే ల్యాండ్, **దక్షిణం వైపు:** కాలువ రోడ్డు, **తూర్పువైపు:** ఇతరుల ఖాళీ ల్యాండ్, **పడమర వైపు:** ఆర్& బి రోడ్డు.

రిజర్వు ధర: రూ.6,06,00,000/-; ధరావత్తు: రూ.60,60,000/-; బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.10,00,000/-

3) బ్రోదిపేట్, 4వ లైన్, లక్ష్మీపురం, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు దగ్గర, గుంటూరు, ఆం.ప్ర. వద్ద ప్లాట్ నం: 07, టి.ఎస్.నం: 01, బ్లాక్ నం: 01, పాత అసెస్మెంట్ నం.04975, కొత్త అసెస్మెంట్ నం: 1021019762, మున్సిపల్ పాత వార్డు నం.02, కొత్త వార్డు నం. 03, రెవెన్యూ వార్డు నం: 08, వార్డు నం.04, డోర్ నం.5-91-26, కొత్త డోర్ నం: 24-2-133 వద్దగల 1066.0చ.గ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులుతో ట్రిప్లెక్స్ ఇండిపెండెంట్ ఇంటితోపాటు సైట్.

రిజర్వు ధర: రూ.7,62,00,000/-; ధరావత్తు: రూ.760,20,000/-; బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.10,00,000/-

ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేదీ: ఇ-వేలం ప్రారంభంలో లేదా ముందుగా.

రిజిస్ట్రేషన్, లాగిన్ & కట్టుబడియుండు రూల్స్ కొరకు దిగువ సైట్లను దర్శించగలరు.
రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఏవేని సందేహాల కొరకు ibapiop@mstcecommerce.com కు ఇమెయిల్ చేయవచ్చును.

ధరావత్తు చెల్లింపలు/ రిఫండ్‌కు సంబంధించిన సందేహాల కొరకు ibapifin@mstcecommerce.com కు ఇమెయిల్ చేయవచ్చును.

రిజిస్ట్రేషన్ & లాగిన్ & కట్టుబడియుండు రూల్స్ కొరకు https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp ను దర్శించవచ్చును మరియు "బయర్ గౌడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్" ను క్లిక్ చేయండి.

ఇ-వేలం తేది& సమయం: 26.04.2023న మ॥ 1.00గం.ల నుండి సా॥ 5.00గం.ల మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10.04.2023
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మళ్లీ పోటీ చేస్తా : బైడెన్

వాషింగ్టన్ : వచ్చే ఏడాది జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం ప్రకటించారు. ఆ విషయాన్ని ప్రకటించడానికి ఇంకా సన్నద్ధం కాలేదన్నారు. ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తీవ్రమైన నేరాలను నిర్వచించండి

● క్రిమినల్స్ డిబార్ పిటిషన్‌పై కేంద్రానికి 4 వారాల సుప్రీం గడువు

న్యూఢిల్లీ : తీవ్రమైన నేరాల్లో అభియోగాలను ఎదుర్కొంటున్న వారిని ఎన్నికల్లో పోటీ చేయనివ్వకుండా నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారం కోరింది. అసలు తీవ్రమైన నేరాలంటే ఏమిటో ముందుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం వుందని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ బి.వి.నాగరత్నలతో కూడిన బెంచ్ పేర్కొంది. ఈ విషయంలో కేంద్రం తన సమాధానాన్ని చెప్పలేదంటూ వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్ జైన్‌ను బెంచ్ కోరింది. "ముందుగా మీరు తీవ్రమైన నేరాలేంటో గుర్తించండి, దాన్ని నిర్వచించండి, జులైలో విచారిద్దాం." అని బెంచ్ పేర్కొంది. ఈ విషయమై లాయర్ అశ్విని ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌పై గతేడాది సెప్టెంబరు 28న న్యాయ, హోం మంత్రిత్వ శాఖలకు, ఎన్నికల కమిషన్‌కు సుప్రీం నోటీసులు జారీ చేసింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన వారిని నిషేధించడంతో పాటూ అటువంటి అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకుండా నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలంటూ కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని ఆ పిటిషన్ కోరింది. లా కమిషన్ సిఫార్సు చేసినా, కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసినా కేంద్రం, ఎన్నికల కమిషన్ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని పిల్ పేర్కొంది. 2019లో లోక్‌సభ ఎన్నికల్లో 539మంది విజేతలు వుండగా, వారిలో 43శాతం మంది అంటే 233 మందిపై క్రిమినల్ కేసులు వున్నాయని పిల్ పేర్కొంది. స్వచ్ఛంద సంస్థ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదికలోని గణాంకాలను పిల్ ప్రముఖంగా ప్రస్తావించింది. 2009 నుండి తీవ్రమైన క్రిమినల్ కేసులు వున్న ఎంపీల సంఖ్య 109శాతం పెరిగిందని పిటిషన్ పేర్కొంది. అందులో ఒక పార్లమెంట్ సభ్యుడిపై ఏకంగా 204 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. నేరపూరితమైన రాజకీయాల స్థాయి బాగా పెరిగిపోయిందని, ఓటర్లు రాజ్యాంగంలోని 19వ అధికరణ కింద తమకు కల్పించబడిన ప్రాథమిక హక్కును స్వేచ్ఛగా, సక్రమంగా ఉపయోగించుకోవడం కష్టమై పోతోందని పిటిషన్ పేర్కొంది.

IN THE COURT OF THE V ADDL., DISTRICT JUDGE AT :: VIJAYAWADA.
EP No.: 1468/2019
IN
AC No. 259/2017
Between:
M/s. Shriram City Union Finance Ltd. ...DHR
And
Botta Raju & Others ...JDR's
JDR No.2: Peddiboina Sitha Ramaiah, S/o Venkata Ramaiah, D.No.45-106/1-14, Nandamuri Nagar, Ajith Singh Nagar, Vijayawada, NTR Dist.
పై నెంబరు E.P.లో 2వ JDR's నకు Order 21 Rule 48 Notice పేపరు ద్వారా నోటీసులు జారీ చేయవలసిందిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది: 20.04.2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు 2వ JDR స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
యు.వి.సుబ్రమణ్యేశ్వర రావు
విజయవాడ DHR తరపు అడ్వకేటు
10-04-2023 విజయవాడ

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది:07.04.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.: డివై.సిఇ/జిఎస్/ఎస్‌సి/11/2023/ఓటి.
PUB/0363
భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారులు తరఫున క్రింద పేర్కొన్న పనుల కొరకు 01.05.2023, 14.00గం. వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

ఇ-టెండర్ నం.: 11-జిఎస్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: ఎస్‌డబ్ల్యూ-1: అమృత భారత్ స్టేషన్ స్కీము కింద హాఫీజ్‌పేట, హైటెక్ సిటీ మరియు కరీంనగర్- ఇప్పటికే ఉన్న స్టేషన్ భవనం, ముఖభాగం మెరుగుదలలు, టాయిలెట్ బ్లాక్, పోర్టికో/పోర్చ్, సర్క్యులేటింగ్ ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ మొదలైన వాటికి మెరుగుదలలు/స్టేషన్‌ను అభివృద్ధి పరచడం. ఎస్‌డబ్ల్యూ-2 : అమృత భారత్ స్టేషన్ స్కీము కింద హెచ్‌ఎఫ్‌జెడ్ వద్ద హెచ్‌ఎఫ్‌జెడ్ మరియు ప్లాట్‌ఫారం-1ని మీడియం స్థాయి నుండి ఉన్నత స్థాయికి పెంచడం. హాఫీజ్‌పేట, హైటెక్ సిటీ మరియు కరీంనగర్-ఇప్పటికే ఉన్న ప్లాట్‌ఫారం ఉపరితలానికి మెరుగుదలలు, ప్లాట్‌ఫారం-1 మరియు 2 (275 మీ.) పొడిగింపు. సుమారు టెండర్ విలువ: (రూ.) 1,89,11,322/-, ఇఎమ్‌డి: (రూ.) 10,95,600/-, పూర్తి కాలం నెలల్లో : 09 నెలలు, నిర్వహణ కాలం నెలల్లో : 36 నెలలు, ప్రామాణిక అర్హత ప్రమాణాలకు సంబంధించి ఒకేలా పరిగణించబడే పనులు: బి-5 : ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ వర్క్ (ట్రాక్ వర్క్/జోనల్ పనులు మినహా)

1. టెండర్‌దారులు ఇ-టెండరింగ్‌లో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పాల్గొనాల్సి ఉంటుంది మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.
2. భావి టెండరర్లు ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే ఇఎమ్‌డి ని చెల్లించాలని అభ్యర్థించారు.
3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
4. కాబోయే టెండర్లందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించారు.

డివై.చీఫ్ ఇంజనీర్/గాటి శక్తి/ సికింద్రాబాద్

తేది: 10.04.2023 ఇ-టెండర్ నోటీసు నం.జిఎన్‌టి/ఎస్‌జి/36/273,
PUB/0364
దిగువసంతకందారుని ద్వారా క్రింద పేర్కొన్న పనుల కొరకు 02.05.2023, 15.00గం. వరకు ఇ-టెండర్స్ ఆహ్వానించడమైనది.

ఐడి నం.: 273 పని పేరు: జిఎన్‌టి డివిజన్‌లో ఎమ్‌ఓఎల్‌బి స్థానంలో 6 సంఖ్యల ఇంటర్‌లాక్ ఎల్‌సి గేట్లను ఇఓఎల్‌బి తో భర్తీ చేయడానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాట్లు. సుమారు ఖరీదు (రూ.): 37,26,884/- ఇ.ఎమ్.డి./బిడ్-సెక్యూరిటీ (రూ.) : 74,500/-, టెండర్ డాక్యుమెంట్ ఖరీదు (రూ.) : 0/-.

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్‌లో సమర్పించడానికి చివరి తేది మరియు సమయం : 02.05.2023 15.00గం. వరకు.
వివరణాత్మకమైన సమాచారం కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in లో లాగిన్ అవ్వండి
2. తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏదైనా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

సీనియర్. డివిజినల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్, గుంటూరు.
A0510

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ **https:www.ireps.gov.in** లేదా **www.scr.indianrailways.gov.in** ని సందర్శించండి.

బిజెపి గూండాల విధ్వంసంతో
జంషెడ్‌పూర్‌లో ఉద్రిక్తత

● 50 మంది అరెస్టు
● భారీగా పోలీసుల మోహరింపు

జంషెడ్‌పూర్ : రామనవమి పేరుతో దేశంలోని పలు ప్రాంతాల్లో అల్లర్లు సృష్టించిన సంఘపరివార్ గూండాలు జంషడ్‌పూర్‌లోనూ మత ఉద్రిక్తతలను రాజేశారు. ఈ ఘటనలకు బాధ్యులైన బిజెపి రాష్ట్ర నాయకుడు అభయ్‌సింగ్‌సహా 50 మందికిపైగా నిందితులను అరెస్టు చేశామని, విచారణ కొనసాగుతుందని ఎస్‌ఎస్‌పి ప్రభాత్‌కుమార్ తెలిపారు. రామనవమి జెండాను అపవిత్రం చేశారని ఆరోపిస్తూ, శనివారం నుంచి విధ్వంసం సృష్టించారు. ఆదివారం రాత్రి శాస్త్రినగర్‌లో దుకాణాలు తగలబెట్టడం, ఆటోరిక్షాకు నిప్పు పెట్టడంతోపాటు ఇటుకలతో దాడి చేశారు. దీంతో, మరో గ్రూపు కూడా ఎదురుదాడి చేసింది. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం పోలీసులు ఆ ప్రాంతంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారని, ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని ప్రభాత్ కుమార్ మీడియాకు తెలిపారు. ఆ ప్రాంతమంతా బలగాలను, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఎఎఫ్)ని మోహరించామని చెప్పారు. దాడులకు పాల్పడిన 50 మందికిపైగా నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించి కొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు తూర్పు సింగ్‌భూమ్ డిప్యూటీ కమిషనర్ విజయ జాదవ్ తెలిపారు. తాము పరిస్థితిని అంచనా వేస్తున్నామని, సాధారణ స్థితిని తీసుకురావడానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొంతమంది సాంఘిక వ్యతిరేక శక్తులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. పుకార్లను నమ్మవద్దని ప్రజలను కోరారు. ఏవైనా రెచ్చగొట్టే సందేశాలు వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

మసీదుపై మూకదాడి, విధ్వంసం

● ఆరుగురికి గాయాలు ● 10మంది అరెస్టు

చండీఘడ్ : హర్యానాలోని సోనీపట్‌లో గల శాండల్ కలన్ గ్రామంలో లాఠీలు చేతబట్టిన కొంతమంది మతతత్వ గూండాలు మసీదులో చొరబడి అక్కడ నమాజ్ చేస్తున్న వారిపై దాడి చేశారు. మొత్తంగా ఆ స్థలాన్నంతా ధ్వంసం చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ దాడిలో ఆరుగురు గాయపడ్డారు. ఎలాంటి కవ్వింపులు లేకుండా జరిగిన ఈ దాడికి సంబంధించి పోలీసులు 10మందిని అరెస్టు చేశారు. ఈ సంఘటన తర్వాత అదనంగా పోలీసు బలగాలను మోహరించారు. సంఘ వ్యతిరేక శక్తులు కొందరు మసీదులోకి చొరబడి, ప్రార్థనలు చేస్తున్న వారిని కొట్టారని సోనీపట్ పోలీసు కమిషనర్ సతీష్ బాలన్ తెలిపారు. ఈ దాడికి ముందు గ్రామంలో ఇరు గ్రూపుల మధ్య ఎలాంటి ఘర్షణలు, గొడవలు లేవని తెలిపారు. లాఠీలు చేతబట్టుకున్న కొంతమంది వ్యక్తులు గ్రామ వీధుల్లో అటూ ఇటూ తిరుగుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. లోపల ప్రార్థనలు ఆపాలని కొంతమంది వ్యక్తులు కోరారని, ఆ తర్వాత అక్కడ విధ్వంసం సృష్టించారని స్థానికులు తెలిపారు. దాడికి పాల్పడిన వారు కూడా అదే గ్రామానికి చెందినవారు, వారిపై ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాలన్ తెలిపారు.

ప్రధాని మోడీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఖర్చు రూ. 9.49 కోట్లు

● ఆర్‌టిఐ సమాచారంలో వెల్లడి

న్యూఢిల్లీ : ఐఐటి ధార్వాడ్ కొత్త కేంపస్ ప్రారంభోత్సవానికి కర్ణాటక ప్రభుత్వం రూ.9.49కోట్లను ఖర్చు పెట్టిందని ఆర్‌టిఐ సమాచారం ద్వారా వెల్లడైంది. ఈ ఏడాది మార్చి 12న ప్రధాని మోడీ ఈ కేంపస్‌ను ప్రారంభించారు. ప్రజల రవాణాకు, లంచ్‌లు, వేదిక ఏర్పాట్లు, బ్రాండ్లు, ప్రమోషన్లు, ఇతర సదుపాయాల కల్పనకు ఈ మొత్తం ఖర్చు అయిందని సమాచార హక్కు చట్టం ద్వారా అందిన సమాచారం వెల్లడించింది. ధార్వాడ్‌లో శాశ్వత కేంపస్ నిర్మాణానికి పునాది వేయడంతోపాటూ కర్ణాటకవ్యాప్తంగా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించడానికి ముందుగానే ఇది జరిగింది. 2లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో మెజారిటీ మందికి ఆహారం, రవాణా సదుపాయాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై పాల్గొన్నారు. ఆర్‌టిఐ ద్వారా సమాచారం కోరిన జనతాదళ్ (సెక్యులర్) నేత గురురాజ్ హమ్‌సాహి మరద్‌కు ప్రభుత్వం ఈ సమాచారం అందచేసింది. కార్యక్రమం జరుగుతున్న వేదిక వద్దకు ప్రజలను తీసుకు రావడానికి, తీసుకెళ్లడానికి రూ.2.83కోట్లను హుబ్లి-ధార్వాడ్ జిల్లా యంత్రాంగం భరించింది.

హైదరాబాద్, తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాల్లో ప్రధాని పర్యటనలు జరుపుతున్న వేళ ఈ సమాచారం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోడీ హాజరయ్యే కార్యక్రమాలను ఇంత అర్భాటంగా జరుపు తుండడాన్ని కర్ణాటకలో ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. ప్రజాధనం పరోక్షంగా మోడీ ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడుతోందని అన్నారు. డిప్యూటీ కమిషనర్ ఫండ్ నుండి ఖర్చు పెట్టిన మొత్తాన్ని మాత్రమే తమకు తెలియజేశారని, తమ అంచనాల ప్రకారం రూ.20కోట్లు ఖర్చు పెట్టారని హమ్‌సాహి మరద్ మీడియాతో వ్యాఖ్యానించారు. ప్రైవేటు వాహనాలను కిరాయికి తీసుకున్నారని, దాదాపు 60వేల మందికి భోజనాలు పెట్టారని, ఈ కార్యక్రమానికి రావడం కోసం మనిషికి వెయ్యి రూపాయిలు ఇస్తామని ప్రలోభ పెట్టి మరీ తీసుకొచ్చారని ఆయన విమర్శించారు


కర్ణాటక ఎన్నికలు 2023

11 రోజుల్లో రూ.108 కోట్లు నగదు, వస్తు సామగ్రి స్వాధీనం

బెంగళూరు: కర్ణాటకలో 11 రోజుల్లో రూ.108 కోట్ల నగదు, సామగ్రిని ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే జప్తులు 4.4 శాతం పెరిగాయని ఎన్నికల సంఘం తెలిపింది. మే10 అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అంటే గత 11 రోజుల్లో స్వాధీనం చేసుకున్న వాటిలో అక్రమ నగదు రూ.37.24 కోట్లు ఉండగా, రూ. 26.68 కోట్ల విలువైన మద్యం, రూ. 11.54 కోట్ల విలువైన అక్రమ మాదక ద్రవ్యాలు, రూ. 14. 96 కోట్ల విలువైన బంగారం, రూ.15. 8 కోట్ల విలువైన ఉచిత కానుకలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అదే రోజుల్లో రూ. 20.12 కోట్ల విలువైన నగదు, వస్తు సామగ్రి పట్టుబడినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation

ఇబ్రహీంపట్నం శాఖ
వి.టి.పి.యస్ రోడ్డు, సెక్యూరిటీ కాలని ఎదురుగా, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా-521456. ఫోన్: 0866-2882268.

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం. ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ఇబ్రహీంపట్నం శాఖ కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ఇబ్రహీంపట్నం శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి **ఇ-వేలం** ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది. 26-04-2023 | **ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది. 25-04-2023**

1) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) **శ్రీ చింతా కోటేశ్వరరావు,** తండ్రి: శివ శంకర్ రావు, డి.నెం. 14-125/2, ఫెర్రీ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. 2) **శ్రీ కిలారు కిరణ్ కుమార్,** తండ్రి: రామ్ ప్రసాద్, ఫ్లాట్ నెం: 301, శ్రీ సాయి బాలాజీ టవర్స్, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
స్థిరాస్థి వివరములు: ఆంధ్రప్రదేశ్-521456, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, ఫెర్రీ, డి.నెం.14-125/2 లో 314.60 చ.గ.లలో భూమి మరియు నివాస ఇల్లు శ్రీ చింతా కోటేశ్వరరావు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యన్. భాస్కర్ రావు & ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** యస్. నాగ బసవయ్యకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఖాళీ స్థలం.
డి.31-01-2022 నాటికి **రూ॥10,62,828.88 పై** (అక్షరాల పది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 32,83,000/- | **ధరావత్తు ధర రూ. 3,28,300/-**

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) **శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, డి.నెం. 21-152, ఫ్లాట్ నెం:104, శ్రీ బాలాజీ అపార్ట్‌మెంట్స్, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. 2) **శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, 3) **శ్రీమతి నజీరూన్ షేక్,** ఆర్.యస్.నెం. 91/బి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం:103, కార్తికేయ రెసిడెన్సీ, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
ఆస్తి వివరములు: కృష్ణాజిల్లా-521456, ఇబ్రహీంపట్నం, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కార్తికేయ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.యస్.నెం. 91/1బి, డి.నెం.32-18లో మొత్తం 1176.03 చ॥గ॥లలో 58.8 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా గల నివాస ఫ్లాట్ నెం:103, ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై & లిఫ్ట్.
డి.11-01-2022 నాటికి **రూ॥ 30,66,337/-** (అక్షరాల ముప్పై లక్షల అరవై ఆరు వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 39,55,000/- | **ధరావత్తు ధర రూ. 3,95,500/-**

3) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) **మెస్సర్స్ యస్.కె మార్బుల్స్,** ప్రొప్రైటర్: నజీరూన్ షేక్, 2) **శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, 3) **శ్రీమతి నజీరూన్ షేక్,** భర్త: కరీముల్లా షేక్, ఫ్లాట్ నెం:303, స్వర్ణ అపార్ట్‌మెంట్స్, వి.టి.పి.యస్ రోడ్, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
ఆస్తి వివరములు: షెడ్యూల్డ్-ఏ: కృష్ణాజిల్లా-521456, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామం & గ్రామపంచాయతీ, వెటర్నరి హస్పిటల్ దగ్గర, మసీదు వీధి, ఆర్.యస్.నెం.91/11, డి.నెం.21-170లో 242 చ॥గ॥లలో గల నివాస ప్లాట్ ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యం. సరస్వతి గారి ఆస్తి, **పడమర:** షేక్ మీర షరీఫ్ ఇతరులకు అమ్మిన ఆస్తి, **ఉత్తరం:** సి.హెచ్. ఆనందరావు, **దక్షిణం:** రోడ్డు.
డి.16-06-2021 నాటికి **రూ॥ 38,38,340.19 పై** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల నలభై రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 50,09,000/- | **ధరావత్తు ధర రూ. 5,00,900/-**

4) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) **మెస్సర్స్ ఆర్.కె గ్రానైట్స్ ప్రతినిధి దాని యజమానిరాలు: శ్రీమతి షేక్ షంషాద్ బేగం,** భర్త: కరీముల్లా, 2) **శ్రీమతి షేక్ షంషాద్ బేగం,** భర్త: కరీముల్లా, 3) **శ్రీ షేక్ కరీముల్లా,** డోర్.నెం.20-79, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
ఆస్తి వివరములు: సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 3942/2015, తేది.30-07-2015, యస్.ఆర్.ఓ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా-521456, ఆంధ్రప్రదేశ్. కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, కాచవరం గ్రామం, చిలుకూరు రోడ్డు దగ్గర, డి.నెం.4-60, ఎల్.పి.నెం.127/2011/ఆర్.ఆర్.యస్.నెం.60, ప్లాట్ నెం.22,23 లోని 488.777 చ॥గ॥ల సెమి అర్బన్ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం శ్రీమతి షేక్ షంషాద్ బేగం గారికి చెందినది. ప్లాట్.నెం.22 హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.27, **దక్షిణం:** 33 అడుగుల రోడ్డు, పడమర: 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.23. ప్లాట్.నెం.23 హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.26, **దక్షిణం:** ప్లాట్ నెం.22, **పడమర:** 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల భూమి.
డి.31-03-2021 నాటికి **రూ॥ 22,73,963.72 పై** (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 22,50,000/- | **ధరావత్తు ధర రూ. 2,25,000/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and www.ibapi.in నందు చూడగలరు.
అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్థిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. 0866-2882268, 9029492697, బ్రాంచ్ మెయిల్ ఐడి: ubin0810274@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 04-04-2023
ప్రదేశం : ఇబ్రహీంపట్నం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీకోసం

నిమ్మకాయలు ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే పేపరులో చుట్టి జిప్ లాక్ కవరులో భద్రపర్చుకోవాలి.

జీవన సౌరభం

నిలబడి ఆలోచిస్తే అద్భుతాలు జరగవు. నిరంతరం శ్రమిస్తేనే విజయం వరిస్తుంది.

చిట్టి-కోడిపుంజు



చినబోయినపల్లిలో చిట్టి ఐదో తరగతి చదువుతోంది. చిట్టి వాళ్ళ ఇంట్లో పెంచుకుంటున్న కోడి పుంజుతో ఆడుకునేది, పాడుకునేది. పుంజుకి కూడా చిట్టి అంటే చాలా ఇష్టం. రోజూ పొద్దుటే కోడి పుంజు కూత కూయగానే చిట్టి నిద్ర లెగిసి, చదువుకునేది. తర్వాత తయారై బడికి వెళ్ళేది. చిట్టి గొంతు బాగుంటుంది. పాటలు, దేశభక్తి గేయాలు చక్కగా పాడించేవారు టీచర్లు.

ప్రతిరోజు బడిలో ప్రార్థన సమయంలో చిట్టే ప్రార్థన గేయాలు ఆలపించేది.

ఓ రోజు చిట్టికి ఓ ఆలోచన వచ్చింది. పుంజుతో 'పుంజు మిత్రమా ! నువ్వు పొద్దుటే కూత కూస్తే గాని మన పల్లె ప్రజలు నిద్ర లేవరు. రేపు నీవు కూత కూయకుండా గమ్మున పడుకో!' అని సలహా చెప్పింది చిట్టి.

దాంతో కోడి 'అలాగే చిట్టి! నీవు కూడా బడిలో గేయాలు పాడకు' అని అంది.

'అవును. అప్పుడు గాని మనమేంటో, మన గొప్ప ఏంటో మన తోటివాళ్లకు తెలుస్తుంది' అని కళ్ళు పెద్దవి చేస్తూ చిట్టి అంది.

మరుసటి రోజు తెల్లార సాగింది. కానీ కోడిపుంజు కూత కూయలేదు! చిట్టి నిద్ర లేవలేదు. అప్పుడు చిట్టి వాళ్ళమ్మ లేచి 'చిట్టి! లెగు తల్లి ఇవ్వాలా మన కోడిపుంజు కూయలేదు. దానికి ఏదో రోగం తగిలినట్లు ఉంది. పుంజును అమ్ముకున్న డబ్బులు వచ్చేవి. అనవసరంగా ఇప్పుడు దాన్ని పారేయాల్సి వస్తుందో? ఏంటో?' అంటూ బాధపడసాగింది. అమ్మ అరుపులకు చిట్టి నిద్ర లెగిసింది.

ఆరోజు ఆలస్యంగా తయారై బడికి వెళ్ళింది చిట్టి. అప్పటికే బడిలో ప్రార్థన ప్రారంభమైంది. పల్లవి అనే మరో అమ్మాయి దేశభక్తి గేయం పాడ సాగింది.'చాలా బాగా పాడావు'. అని టీచర్లు పల్లవిని అభినందించారు. చిట్టి ముఖం చిన్నబుచ్చుకుంటూ సాయంత్రం ఇంటికి వచ్చింది.

కోడిపుంజుతో బడిలో జరిగింది చెప్పి, బావురుమని ఏడ్చింది.

'అందుకే ఏ పనైనా 'నేను చేయగలను' అనుకోవాలి కానీ, 'నేనే చేయగలను' అనుకో కూడదని పెద్దలు అన్నారు. ఇది మన విషయంలో రుజువైంది. ఇక నుంచైనా అహంకారం వదిలి మన పనులు మనం చేద్దాం' అంది కోడి పుంజు.

- అమ్మిన వెంకట అమ్మిరాజు
9440708656

బొమ్మ గీయండి!

చిన్నారులూ , ఈ రోజు అందమైన చిలుక బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెలు ఆధారంగా బొమ్మ గీయండి.



నేను గీసిన బొమ్మ

షేక్ రైనాజ్,
2వ తరగతి,
ఎన్.ఎస్.ఎమ్ స్కూలు,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

డోలీ అంబులెన్స్

అటవీ ప్రాంత సమీపంలో నివసించే గిరిజన ప్రజల బాధలు కళ్లారా చూసి షణ్ముఖరావు వారి కోసం డోలీ అంబులెన్స్ తయారు చేశాడు. అది వారి ప్రాణాలను నిలిపే వాహనంలా భావిస్తున్నారు. నడకదారి తప్ప ఎటువంటి వాహనాలూ వెళ్లలేని ప్రాంతంలో ఈ డోలీ అంబులెన్స్ చాలా చక్కగా ఉపయోగపడుతోంది.

చాలావరకూ గిరిజన, తండా గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని డోలీలో ఉంచి, బొంగు సహాయంతో ఇద్దరు వ్యక్తులు సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళతారు. గర్భిణీలను అయితే చాలా కష్టంతో మోసుకుంటూ తీసుకెళ్లాల్సిన పరిస్థితి. ఒక్కోసారి బరువు మోయలేక డోలీని అక్కడక్కడ దించుకుంటూ తీసుకెళ్లేవారు. వీరి కష్టాలను, కన్నీటి గాధలను చూసిన షణ్ముఖ రావు.. చక్కటి డోలీ అంబులెన్స్ చేశాడు. అందుకు ఇనుప

గొట్టాలకు ఇరువైపులా రెండు వాహన చక్రాలను అమర్చారు. ఈ టైర్లకు ఇరువైపులా పైపులు బిగించారు. ప్రదేశాన్ని బట్టి డోలి అంబులెన్స్ ఎత్తును సర్దుబాటు చేసుకోవచ్చు కూడా. వర్షాకాలంలో రోగి ఇబ్బంది పడకుండా అంబులెన్స్‌కు గొడుగు, చీకట్లో ప్రయాణించేందుకు వీలుగా హెడ్‌లైట్‌ను అమర్చేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. అంతేకాదు... దీనికి ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా అందుబాటులో ఉంచుతున్నాడు.

ఈ వాహనాన్ని చూసిన ఆ పల్లె ప్రజలు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇన్నాళ్లుగా తమను వెంటాడుతున్న సమస్యకు ఓ సామాన్యుడు చూపాడంటూ మెచ్చుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామానికి చెందిన షణ్ముఖరావు పదో తరగతి వరకే చదువుకున్నాడు. అది కూడా ఎన్నో ఆర్థిక ఇబ్బందుల మధ్య చదువు సాగింది. ఇంజినీరింగ్ చదవాలని కలలు కన్న అతను పేదరికం వల్ల అప్పట్లో చదువుకోలేదు. కాని ఆసక్తిని మాత్రం చంపుకోలేదు. తాను నేర్చుకున్న విద్యతో సామాన్యులు అనుకూలంగా ఉండేలా కొన్ని వస్తువులు ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనానికి గొడుగు, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, ఎకనామిక్ డిష్‌వాషర్, ఆవు–పేడ అగరబత్తులు, నీడ నాగలి, రోడ్ క్లీనర్ వంటి అతని ఆవిష్కరణలు. అవి స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. షణ్ముఖ ప్రతిభను గుర్తించిన అధికారులు 'బెస్ట్ ఇన్నోవేటర్ అవార్డు'ను మూడుసార్లు అందించి, అభినందించారు.

మట్టి కుండ నీళ్లు.. ఎంతో మేలు ...

వేసవిలో శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాల్సి ఉంటుంది. అయితే బయట వేడి వాతావరణానికి చల్లని నీరే ఎక్కువగా తాగుతుంటాం. మరి ఈ పరిస్థితుల్లో ఫ్రిజ్ నీళ్లకు మొగ్గు చూపకుండా మట్టి కుండలో నీళ్లు తాగడం చాలా మంచిది. ఈ నీటిని తాగడం వల్ల శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అనారోగ్య సమస్యల నుండి కూడా ఉపశమనం లభిస్తుంది.

నీటి నాణ్యతను మెరుగుపరుస్తుంది

మట్టి కుండలో నీటిని పోయడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడుతుంది. కుండకున్న పోరస్ స్వభావం నీటి నుండి మలినాలను ఫిల్టర్ చేసి, నీటిని శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా హానికరమైన బ్యాక్టీరియాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

పిహెచ్ స్థాయిలను స్థిరపరుస్తుంది

కుండలో ఉంచిన నీటి పిహెచ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మట్టిలో ఉండే స్వభావాలు నీటి ఆమ్లతను తటస్థీకరిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ బలంగా మారి, వేసవిలో తరచూ వచ్చే అనారోగ్య సమస్యలు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంది.

సహజ చల్లదనం

చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నిల్వ చేసుకుంటే నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఇవేకాకుండా మట్టి కుండలో నీరు తాగడం వల్ల ఇంకా అనేక ప్రయోజనాలు వున్నాయి.

- తిన్న ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది.
- గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు దూరం అవుతాయి.
- వడదెబ్బ సమస్య నుంచి రక్షణ పొందాలనుకుంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీరు తాగడమే మంచిది.
- మట్టిలో ఉండే వివిధ రకరకాల విటమిన్స్, మినరల్స్ అందులో నిల్వ ఉంచిన నీటికి చేరి శరీరానికి మేలు చేస్తాయి.
- ఫ్రిజ్ నీళ్ల తాగడం వల్ల జలుబు, దగ్గు, గొంతు నొప్పి, అధిక బరువు, ఆస్తమా వంటి సమస్యల బారిన పడతారు. కానీ, మట్టి కుండలోని నీటిని తాగితే, వేసవి తాపం తీరడమే కాక ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.
- కుండలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ఈ కాలంలో రోజూ కుండ నీటిని తాగితే.. పొట్ట సమస్యల నుండి కూడా ఉపశమనం పొందొచ్చు.
- వేసవిలో చెమట వల్ల చర్మం జిడ్డుగా తయారై చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కుండ నీళ్లు తాగితే ఆ సమస్యల నుండి దూరం కావచ్చు.
- మట్టి కుండ నీరు బయటి ఉష్ణోగ్రతకు అనుగుణంగా ఉంటుంది. కాబట్టి ఈ నీరు తాగితే శ్వాసకోశ సమస్యలు నివారించవచ్చు.
- ఈ నీటిని తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయి పెరుగుతుంది. డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఎండకు కళ్లు జాగ్రత్త

ఎండాకాలంలో శరీరాన్ని సంరక్షించుకున్నట్లుగా కళ్ల పట్ల శ్రద్ధ చూపాలి. లేకుంటే డ్రై అయ్యి కంటి చూపు తగ్గే ప్రమాదం ఉంది. బయటికి వెళ్లేటప్పుడు సన్‌గ్లాసెస్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

- కంటి చుట్టూ సున్నితమైన పొరలు ఉంటాయి. వాటిని రక్షణగా ఉండేలా పెద్ద సన్‌గ్లాసెస్ . వాడాలి. అప్పుడే కళ్లను హానికరమైన యూవీ కిరణాలు తగలకుండా ఉంటాయి. లేకుంటే కళ్లు పొడిబారడం, కళ్లు మంటలు, కళ్లల్లో నుంచి నీరు కారడం వంటి జరుగుతాయి.
- వేసవిలో కంటి ఆరోగ్యం కోసం జావలు, కొబ్బరినీళ్లు, మంచినీళ్లు, నీరుశాతం ఎక్కువగా ఉన్న పుచ్చకాయ, ఖర్బూజ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

- కొన్నిసార్లు, హైడ్రేటెడ్‌గా ఉన్నా.. కళ్లు పొడిబారిపోతాయి. ఇలాంటి సమయంలో.. మీ వైద్యున్ని సంప్రదించి కంటి చుక్కలు వాడితే మంచిది.
- కిరదోస లేదా బంగాళదుంపలను చక్రాల్లా కట్‌చేసి కళ్లపై తరుచూ అరగంటపాటు పెట్టుకుని పడుకోవాలి.
- గంటకోసారి చల్లటి నీటితో కళ్లను కడుకుంటూ ఉండాలి. కంటి చూపు మెరుగుపడేలా కళ్ల ఎక్సర్‌సైజ్ చేయాలి.

పూలు కట్టుకోవడం వల్ల మచ్చలు పడ్డాయి..

సమంత నటించిన 'శాకుంతలం' చిత్రంలో తనకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. తనకి పువ్వులు అంటే ఎలర్జీ అని కానీ ఈ సినిమాలో ఓ సీన్ కోసం చేతికి పువ్వులు కట్టుకోవాల్సి వచ్చిందని చెప్పారు. 'అప్పుడు బాగానే ఉంది కానీ తర్వాత ఆ మచ్చలు అలా ఉండిపోయి కొన్నాళ్ళు వరకు బాధపడాల్సి వచ్చింది. ఆ ప్లేస్‌లో మేకప్‌తో మ్యానేజ్ చెయ్యాల్సి వచ్చింది' అని తెలిపారు. అలాగే 'ఈ సినిమాకి మొత్తం మూడు భాషల్లో డబ్బింగ్ చెప్పుకోవడం కష్టంగా అనిపించింది. ఇంకా షూటింగ్‌లో ఓ కుందేలు నన్ను కరిచేసింది' అన్నారు. వీటితో పాటుగా ఈ సినిమాలో కాస్ట్యూమ్స్ పెద్ద తలనొప్పి తెచ్చాయని చెబుతూ ఓ సాంగ్‌లో ఏకంగా 30 కేజీలు ఉన్న లెహంగాలు వేయాల్సి వచ్చింది. ఆ బరువుతో రౌండ్‌గా తిరిగే సీన్ చేయాలి. కానీ ఆ సీన్‌లో ఆ బరువుతో ఫ్రేమ్ నుంచి బయటకి వెళ్లిపోయే దాన్ని. అప్పుడు డాన్స్ మాస్టర్ ఏంటి అలా ఫ్రేమ్ నుంచి వెళ్లిపోతున్నారు అంటే నేనెక్కడ వెళ్తున్నాను డ్రెస్ లాక్కెళ్లిపోతుంది' అని అన్నట్లు చెప్పారు.



'వకీల్ సాబ్' సీక్వెల్ స్క్రిప్ట్ రాస్తున్నాను..

పవన్ కల్యాణ్, వేణు శ్రీరామ్ కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రానికి సీక్వెల్ రాబోతోంది. ఈ సినిమా వచ్చి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా దర్శకుడికి, పవన్ అభిమానులకు మధ్య ఈ సినిమా విశేషాలపై ట్విట్టర్‌లో చాట్ సెషన్ జరిగింది. ఈ చర్చల్లో భాగంగా వకీల్ సాబ్ చిత్రానికి సీక్వెల్ ఉండనుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. స్క్రిప్ట్ రాస్తున్నానని కూడా తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రకటిస్తామని చెప్పారు.

'ప్రాజెక్ట్-కె'లో రైడర్స్ సూట్

పాన్ వరల్డ్ స్టాండర్డ్స్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'ప్రాజెక్ట్ కె'. దర్శకుడు నాగ్ అశ్విన్, ప్రభాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ మూవీ నుంచి ఓ వీడియో విడుదల అయ్యింది. ఎటువంటి అనౌన్స్‌మెంట్ లేకుండా 'రైడర్స్' టీంకు సంబంధించిన క్యాస్టూమ్స్ వీడియో విడుదల చేశారు మేకర్స్. రైడర్స్ కోసం సూపర్ హీరో సినిమాల రేంజులో ఒక సూట్‌ని డిజైన్ చేశారు. బ్లాక్ సూట్‌లో హాలీవుడ్ విలన్స్‌ని తలపించేలా రైడర్స్ లుక్‌ని డిజైన్ చేసిన తీరు, మేకర్స్ కష్టాన్ని వీడియోలో చూపించారు. ఈ రైడర్స్ ని ప్రభాస్ ఇరగదీస్తాడని టీమ్ అంటున్నారు. దీపిక పదుకోణే, అమితాబ్ బచ్చన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ చివరిదశలో ఉన్నట్లు ప్రచారం. ఈ మూవీ వచ్చే ఏడాది జనవరి 12న విడుదల కానుంది.

గెలిపించిన స్టోయినీస్, పూరన్

కోహ్లి, డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్ మెరుపులు వృథా..
ఉత్కంఠ పోరులో బెంగళూరుపై వికెట్ తేడాతో లక్నో గెలుపు

బెంగళూరు: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో మరో ఉత్కంఠ మ్యాచ్ సోమవారం జరిగింది. బెంగళూరు నిర్దేశించిన 213పరుగుల లక్ష్యాన్ని లక్నో సూపర్ జెయింట్స్ జట్టు 20 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి ఛేదించింది. చివరి బంతికి ఆవేశ్ ఖాన్ సింగిల్ తీసి లక్నో జట్టును గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో విజయం ఇరుజట్లను చివరి బంతి వరకు ఊరించింది. ఛేదనలో భాగంగా స్టొయినీస్, పూరన్ క్రీజ్‌లోకి వచ్చేవరకు బెంగళూరు పక్షాన ఉన్న విజయం.. వీరిద్దరి రాకతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. స్టొయినీస్(65; 30బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు), పూరన్(62; 19బంతుల్లో 4ఫోర్లు, 7సిక్సర్లు) లక్నో గెలుపులో కీలకపాత్ర పోషించారు.

తొలుత లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లపై పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టాప్-3 బ్యాటర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. కోహ్లి 44 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులతో 61 పరుగులు చేసి అమిత్ మిశ్రా బౌలింగ్‌లో ఔటవ్వగా.. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 46 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులతో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లి అవుట్ కావడంతో బరిలో దిగిన మ్యాక్స్ వెల్ 29 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సులతో 59 పరుగులు చేశాడు. దీంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 212పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో మార్క్ వుడ్, అమిత్ మిశ్రాకు ఒకోక వికెట్ దక్కాయి. ఛేదనలో లక్నో టాపార్డర్ నిరాశపరిచినా.. పూరన్, స్టొయినీస్ అర్ధసెంచరీలతో మెరిసారు. చివర్లో బదోనీ(30) ఫర్వాలేదనిపించాడు. సిరాజ్, పార్నెల్‌కు మూడేసి, హర్షల్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పూరన్‌కు లభించింది.

ఐపిఎల్‌లో నేడు..
ఢిల్లీ × ముంబయి
(వేదిక: ఢిల్లీ; రా. 7.30గం॥లకు)

ఆర్మగెడాన్ ప్రపంచ చెస్ ఛాంప్ గుకేశ్

ఫైనల్లో అబ్దుసత్తోరోవ్‌పై గెలుపు

బెర్లిన్(రష్యా): ఆసియా, ఓషేనియానియా ఈవెంట్‌లో ఆర్మగెడాన్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా భారత యువ గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ నిలిచాడు. ఫైనల్లో 16ఏళ్ల గుకేశ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మాజీ ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌పై సంచలన విజయం సాధించాడు. తొలి గేమ్‌లో వెనుకబడ్డ గుకేశ్.. ఆ తర్వాత గేమ్‌లో పుంజుకొన్నాడు. ఇరువురి మధ్య జరిగిన మూడో గేమ్ డ్రా అయ్యింది. నాల్గో గేమ్‌లో గుకేశ్ ప్రత్యర్థిని ఓడించి ఛాంపియన్‌గా నిలిచాడు. వీరిద్దరూ గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన అర్హత పోటీల్లో గెలిచి ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధించారు. ఆర్మగెడాన్ గేమ్‌లో తెలుపు పావులతో ఆడే ప్లేయర్‌కు ఐదు నిమిషాలు, నలుపు పావులతో ఆడే ప్లేయర్‌కు నాలుగు నిమిషాలు కేటాయిస్తారు. నలుపు పావులతో ఆడిన గుకేశ్.. ఉజ్బెకిస్తాన్ ప్లేయర్‌ను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

ఆ బాలుడి కుటుంబానికి దలైలామా క్షమాపణలు..

న్యూఢిల్లీ : తన నాలుకను నోటితో తాకాలంటూ ఓ బాలుడిని బౌద్ధ మత గురువు దలైలామా కోరడం తీవ్ర వివాదాస్పదమైంది. సంబంధిత వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దలైలామా క్షమాపణలు చెప్పారు. బాలుడికి, అతని కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పారు. తనను కలుసుకునే వ్యక్తులను తరచుగా అమాయకంగా, ఉల్లాసభరితంగా ఆటపట్టిస్తానని చెప్పారు. ఈ ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు అని అధికారిక ప్రకటనలో పేర్కొంది. కాగా, తన వద్ద ఆశీర్వాదం తీసుకునేందుకు వచ్చిన ఓ భారతీయ బాలుడిని దగ్గరకు తీసుకొని అతడి పెదవులపై దలైలామా ముద్దు పెట్టినట్లు వీడియోలో ఉంది. అనంతరం బౌద్ధ గురువు తన నాలుకను బయటపెట్టి.. 'నీ నోటితో నా నాలుకను తాకుతావా' అని అడగడం వినిపించింది. దీంతో– ఆయన తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ప్రవర్తనను సహించకూడదని పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దలైలామా 2019లో తన వారసుడు మహిళ కావాలంటే, ఆమె ఆకర్షణీయంగా ఉండాలి అని వివాదాస్పదంగా చెప్పినందుకు క్షమాపణలు చెప్పాడు. గత నెలలో జన్మించిన ఎనిమిదేళ్ల మంగోలియన్ బాలుడిని 10వ ఖలా జెట్సన్ దంపా రింపోచేగా పేర్కొన్నాడు, ఇది టిబెటన్ బౌద్ధమతంలో మూడవ అత్యున్నత ర్యాంక్. దలైలామా టిబెట్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తున్నారని బీజింగ్ విమర్శించింది.

యుపిఎస్‌సి అధికారుల్లో చాలామంది దోపిడీదారులే !

- కేంద్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

బాలాసోర్ : సీనియర్ బిజెపి నేత, కేంద్ర గిరిజన వ్యవహారాలు, జలశక్తి మంత్రి బిషేశ్వర్ తుడు సోమవారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) ద్వారా నియమితులైన అధికారుల్లో పలువురు దోపిడీదారులేనని వ్యాఖ్యానించారు. కోడిని దొంగతనం చేసినవాడు శిక్షించబడతాడు, కానీ ఖనిజ మాఫియాకు పాల్పడిన అధికారిని ఎన్నడూ పట్టుకోలేమని, ఎందుకంటే వ్యవస్థ ఆ అధికారికి రక్షణ కల్పిస్తుందని అన్నారు. బాలాసోర్ జిల్లాలోని బలియాపాల్ ప్రభుత్వ పాఠశాల స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. 'యుపిఎస్‌సి ద్వారా నియమితులైన వారు చాలా నాలెడ్జ్ కలిగిన వ్యక్తులని, ఉన్నత స్థానాల్లో వుంటారని మనం భావిస్తాం. కానీ, వారిలో చాలా మంది దోపిడీదారులని తాను భావిస్తున్నాను. వంద శాతమూ అలాగే వుంటారని అనడం లేదు. కానీ చాలా మంది దోపిడీదారులేనని' గట్టిగా నొక్కి చెప్పారు. ఢిల్లీలో తన నివాసం వెనుకే యుపిఎస్‌సి కార్యాలయం వుందని, మొదట్లో తనకు దాని పట్ల చాలా గౌరవం వుందని, కానీ ఇప్పుడు అది మారిందని అన్నారు.

తెలంగాణ గవర్నర్ తీరుపై విచారణ 2 వారాలకు వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిన 10 బిల్లులను ఆమోదించేలా గవర్నరు తమిళి సై సౌందర రాజన్‌కు ఉత్తర్వులివ్వాలని దాఖలైన పిటిషన్‌పై విచారణను సర్వోన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదముద్ర వేసే దిశలో గవర్నరు తీరును తప్పుబడుతూ తెలంగాణ ప్రభుత్వం మార్చి 2న సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ పార్థివాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. 2022 సెప్టెంబరు 9 నుంచి గవర్నరు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదంపై నిర్ణయం తెలపాలని ఆదేశాలు జారీ చేశారు.

20, 21 తేదీల్లో అంతర్జాతీయ బౌద్ధ సదస్సు

న్యూఢిల్లీ : బుద్ధుడి బోధనలు ఆచరిస్తే ప్రపంచంలో చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య (ఐబిసి) ప్రధాన కార్యదర్శి దమ్మపియ అన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో జరగబోయే ఈ సదస్సుకు బౌద్ధ పండితులు, మేధావులు హాజరౌతారు. బౌద్ధవాదం, శాంతి, పర్యావరణ సంక్షోభం, ఆరోగ్యం, నలంద బౌద్ధ సాంప్రదాయాల పరిరక్షణ, బౌద్ధ అవశేషాలు వంటి అంశాలపై ప్రసంగాలు, చర్చలు జరగనున్నాయి.

3 పార్టీలకు జాతీయ హోదా రద్దు

ఆప్‌కు జాతీయ హోదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో మూడు పార్టీలకు జాతీయ హోదాను కేంద్ర ఎన్నిక సంఘం రద్దు చేసింది. ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు కొత్తగా జాతీయ హోదా లభించింది. సిపిఐ, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపిలకు జాతీయ హోదాను రద్దు చేస్తున్నట్లు సిఇసి ప్రకటించింది. ఈ మేరకు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌ఎల్‌డి, ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్, మణిపూర్‌లో పిడిఎ, పుదుచ్చేరిలో పిఎంకె, పశ్చిమబెంగాల్‌లో ఆర్‌ఎస్‌పి, మిజోరంలో ఎంపిసిలకు ఇచ్చిన రాష్ట్ర పార్టీ హోదాను కూడా కమిషన్ రద్దు చేసింది. ఢిల్లీ, గోవా, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల ఎన్నికల పనితీరు ఆధారంగా ఆప్‌కు జాతీయ హోదా కల్పిస్తున్నట్లు కమిషన్ పేర్కొంది.ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో వారి పనితీరు ఆధారంగా నాగాలాండ్, మేఘాలయలో ఎన్‌సిపి, తృణమూల్ కాంగ్రెస్ వరుసగా రాష్ట్ర పార్టీలుగా గుర్తింపు పొందాయని కమిషన్ తెలిపింది. నాగాలాండ్‌లోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్), మేఘాలయలోని వాయిస్ ఆఫ్ పీపుల్ పార్టీకి, త్రిపురలోని టిప్రా మోతాకు రాష్ట్ర రాజకీయ పార్టీ హోదాను కూడా మంజూరు చేసినట్లు కమిషన్ పేర్కొంది. దీంతో ప్రస్తుతం బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి), ఆప్ జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందాయి.

నైజీరియా ఘర్షణల్లో 47మంది మృతి

అబుజ : నైజీరియాలోని సెంట్రల్ బెనూ రాష్ట్రంలో ఉమోగిడి గ్రామంలో బుధవారం జరిగిన దాడుల్లో 47మంది మరణించారు. స్థానిక ప్రభుత్వ చైర్మన్ రూబెన్ బాకో ఈ విషయం చెప్పారు. దాడులకు గల కారణమేంటనేది ఇంకా తెలియరాలేదు. వ్యవసాయం చేస్తున్నవారు, సంచార బృందాల మధ్య గల భూ వివాదాలే ఇందుకు కారణమై వుంటాయని అధికారులు భావిస్తున్నారు. దాడికి తమదే బాధ్యత అని ఇంతవరకు ఎవరూ ప్రకటించలేదు. నైజీరియాలోని వాయవ్య, సెంట్రల్ ప్రాంతాల్లో దశాబ్దాల నాటి ఘర్షణలే ఈ దాడికి మూలమని భావిస్తున్నారు. తరచుగా ఘర్షణలు జరుగుతుండడంతో వ్యవసాయ దిగుబడులు తగ్గిపోయాయి. ఈ ప్రాంతంలో సంక్షోభం నెలకొంటే పంటలు, ఆహార ఉత్పత్తి దెబ్బ తింటుందని ఇప్పటికే మానవతావాద సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68